SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

పెంచలనరసింహారావు, గాలి

గానకళ

రాజమండ్రి, 1934

Record no.43

Peñcalanarasiṃhārāvu, Gāli

Gānakaḷa

Rājamaṇḍri, 1934

Record no. 43

Bibliographic Record Target

పెంచలనరసింహారావు, గాలి.

గానకళ / గాలి పెంచలనరసింహారావు ; గొర్తి సూర్యనారాయణశాస్త్రులు ; విశ్వనాథ అప్పలనరసింహశాస్త్రులు. - 1. కూర్పు. - రాజమండ్రి ; బాక్సుముద్రాక్షరశాల, 1934.

xxiv, 102 p. 9 leaves of plates, :ports, :ill, ;16 cm.

Record no.43

Peñcalanarasiṃhārāvu, Gāli.

Gānakaḷa / Gāli Peñcalanarasiṃhārāvu ; Gorti Sūryanārāyaṇaśāstrulu ; Viśvanātha Appalanarasiṃhaśāstrulu. - 1. kūrpu. - Rājamaṇḍri ; Bāksu Mudrākṣaraśāla, 1934.

xxiv, 102 p. 9 leaves of plates, :ports, :ill, ;16 cm.

Record no.43

శ్రీరస్తు

తెలుఁగు సమస్యలు.

చెన్నపురి:
స్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే
ప్రకటితము.
1939

గానకళ

ఇయ్యది

సంగీతోపాధ్యాయ

గాలి పెంచలనరసింహారావుగారిచే

రచియింపఁబడి

బ్రహ్మశ్రీ

గొర్తి సూర్యనారాయణ శాస్త్రులవారిచేతను,

శిరోమణి, విద్వాన్

నాథ అప్పలనరసింహ శాస్త్రుల వారిచేతను

పరిష్కరింపఁబడినది.

మొదటికూర్పు 1000 ప్రతులు.

రాజమండ్రి


కుసుముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

1934.

రిజిష్టర్డు]

[వెల రు 1—0—0.

షరా:— ఈ గ్రంథమందలి కృతులు మొదలైనవానిని గ్రం
కర్త యనుమతిలేనిదే గ్రామాఫోనులకు రికార్డుచేయు
టగాని, టాకీ సినీమాలయందు గాని, రంగస్థలము
యందు పాడుటగాని చేయకూడదు.



గ్రంథకర్త:— గా[illegible]రసింహారావు,
హార్మోనియం మాష్టర్.

OPINION.

'Vaggeyakara Ratna' **Masulipatam**
Hari Nagabhushanam, B.A., Vakil. *16—5—1934.*

I had not only the privilage of persuing some of the pages of this book of dramatic songs, but also achieved the delightful opportunity of hearing the learned author himself singing some of them before me and others at a regular performance. The author is evidently a poet and musician, imbued with originality in thought and expression. He has a good knowledge of both Karnatic and Hindusthani music, and his songs record his high talent in both. He has brought out this book with a view to serve the present stage in its musical equipment and I dare say the brochure supplies a long-felt want. I hope the publication will meet with general appreciation and with circulation.

Wishing all success to the author, my old friend.

I remain,
(Sd) Hari Nagabhushanam.

ఓమ్

విజ్ఞాపనము.

కళలన్నిటిలోను సంగీతకళయే ప్రశస్తమైనది. అయ్యది సామవేద ప్రసిద్ధంబై, భుక్తిముక్తి ప్రదాయకంబై, శ్రీ భారద్వాజ, నారద, తుంబురు, వసిష్ట, శార్ఙ్గదేవ, దత్తిల, గౌతమ, చ్యవన, శాండిల్య, కుమార, ఆంజనేయ శుక్ర, కోహళకాది మహర్షులచే విస్తరింపఁబడి శ్రీ త్యాగరాజుగారు, నారాయణ తీర్థులు, జయదేవులు మొదలగు పరమభాగవతోత్తములచే వృద్ధినొందింపఁబడి ధర్మార్థ కామమోక్షము లనెడి చతుర్విధ పురుషార్థముల నొసంగుటయేగాక సమస్త జీవులను ఆనందాబ్ధి నోలలాడించు చున్నది.

సంగీతము ప్రణవమునం దుద్భవించి సప్తస్వరాత్మకంబై యలరారుచున్నది. అట్టి సంగీతము శిశు, పశు, ఫణ్యాదులకు సహితము పరవశత్వము నొసంగుచుండును. సంగీతమునం దెట్టిమహిమ, యెట్టిమధురిమ కలదో సర్వజనులకును చక్కఁగాఁ దెలిసిన విషయమే. అట్టి సంగీతమునకు సాహిత్య సంపత్తు సహితము కలిగియుండిన, యెంతయుఁ గొనియాడఁదగి యుండును అని వేఱ చెప్పనక్కఱలేదు. సంగీత సాహిత్యములు రెండును సరస్వతియొక్క కుచద్వయమని శాస్త్రజ్ఞులు చెప్పుదురు. తాను పాడెడు కృతియందలి సాహిత్య సారస్యమును తెలిసికొని పాడిన నదియే భావవిలసితమని ప్రాజ్ఞులు నుడువు

దురు. శ్రీ దీక్షితులవారు, పట్నం సుబ్రహ్మణ్యయ్యగారు, శ్యామశాస్త్రులవారు మొదలుగాగల సంగీతోపాసకులు అనేక కృతుల రచియించిరి. నేటికిని యయ్యవి ప్రసిద్ధికెక్కియున్నవి.

నేను పేర్కొనిన మహానుభావు లందఱును సంగీతసాహిత్య ముఖంబున యెల్లవిషయములను వెల్లడించి యద్భుతము లగు కీర్తిప్రతిష్ఠలను సంపాదించి నేటివఱకును స్మరింపఁబడుచున్నారు. నే నట్టివారితో సమానుడను కాకపోయినను నాకుఁ గలకళాభిమానముచే నాశక్తికొలది కొన్నికృతులనురచియించి ఈగ్రంధరూపమునఁ బ్రకటించి యుంటిని. మఱియు నాకుఁగల నాట్యకళాభిమానముచే నీగ్రంధమున 1 "సోరాబు రుస్తుము" 2. "కాలేజీగరల్" 3, "నారద వివాహము" యింకను నితర నాటకములందలి మఱికొన్ని పాటలుఁబొందుపరుపఁబడియున్నవి.

నాకీ సంగీతమునఁ జక్కని ప్రవేశము నొసంగి యిహపర సౌఖ్యములకు దాఱిచూపిన నా గురువుగారైన శ్రీ బెజవాడ కోటిలింగము గారికిని, వారి సోదరులగు చిన్న హనుమంతముగారికిని నిత్యము పరశ్శత వందనములు. ఈ గ్రంధమును సంస్కరించిన శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ విజయనగరము మహారాజావారి యాంగ్లేయ కళాశాలలోఁ బ్రధానాంధ్రోపాధ్యాయులును, ప్రస్తుతము మా పట్టణమునందున్న ఆంధ్రయువతీ సంస్కృత కళాశాలలో నుపాధ్యక్షులును నగు బ్రహ్మశ్రీ కావ్యకంఠ గోర్తి సూర్యనారాయణ శాస్త్రులవారికిని, ఈ నగరమునందే గవర్న

మెంటు గరల్సు హైస్కూలునందు సంస్కృత ప్రధానోపాధ్యాయులును, సాహిత్య శిరోమణి, విద్వాన్ బిరుదాంకితులు నగు బ్రహ్మశ్రీ విశ్వనాథ అప్పలనరసింహ శాస్త్రులవారికిని నాకృతజ్ఞతాపూర్వక వందనములు. మరియు నేనీగ్రంథమును రచియించుటకును నచ్చువేయించుటకును బ్రోత్సాహపరచినట్టి మహారాజశ్రీ చిత్రకళాప్రవీణ, ద్రోణంరాజు చినకామేశ్వర రావు పంతులవారికి నా హృదయపూర్వకాభివందనముల నర్పించుచున్నాను.

ఇట్లు,

బుధజన విధేయుఁడు,

గ్రంథకర్త, గాలి పెంచలనరసింహారావు,

హార్మోనియం మాష్టర్,

రాజమహేంద్రవరము.

ఓమ్.

అభినందనము.

మహారాజశ్రీ గాల్యుపనామక పెంచల నరసింహారావు పంతులవారిచే రచియింపఁబడిన "గానకళ" అను నీ గ్రంథమును మే మిరువురము సాంతముగాఁ జదివి, అక్కడక్కడఁ జిన్నచిన్న సవరణలు గావించితిమి. ఈ గ్రంథమందు భక్తిరస భరితంబులగు కృతులును, తాళప్రధానములగు తరానాలును, రంగస్థలోప యుక్తములగు చిత్రవిచిత్రగతులుగల పాటలును, శృంగార రసపూర్ణంబులగు చక్కని పదంబులు, జావళీలును, హృదయంగమముగాఁ బొందుపఱుపఁబడి సంగీత ప్రియుల కత్యంతోప యుక్తములై యల రారుచున్నది.

ప్రపంచమున నభ్యసింపఁబడు శాస్త్రములన్నింటిలోను సంగీతము సకలప్రాణి హృదయంగమ మనుట మనకుఁ బ్రత్యక్షవేద్యమై యున్నది. చారిత్రిక దృష్టిచే సంగీతముయొక్క ప్రాథమికావస్థను గనుపట్టుటకై సృష్ట్యాదికే, యేఁగవలసియున్నది. బ్రహ్మమానస పుత్రుఁడైన నారదుఁడు సంతతవిష్ణుసేవా పరాయణుఁడై సంగీతమునే యభిమాన విద్యగాఁ గైకొనెనని విందుము. దేవయోని విశేషులగు గంధర్వులను నొకజాతివారు కేవలము, సంగీతవిద్యను జక్కఁగ నభ్యసించి బ్రహ్మాదుల కొలువులలో నిత్యము వినిపించుచునందఱను బరవశులనుగాఁ జేయుచుండురని పురాణములలో వినుచున్నాము. తన్మూలమున నే సంగీతమునకు గాంధర్వమను నామాంతరము సంభవించె. ఇకఁ ద్రేతాయుగమున విష్ణువు శ్రీరామ భూమికా ధారియైయుండ సాక్షాత్ శంకరపుత్రుండగు నాంజనేయుఁడు తత్ సేవాదురంధరుఁడై సంగీతవిద్యను బెంపొందించెను. తరువాత ద్వాపరయుగమున శ్రీమన్నారాయణుఁడే పిల్లనగ్రోవియను నూతన జంత్రముచేఁ బాడుచు గోగోప గోపీమానసహరుఁడై సంగీతమునకు నూత్న వికాసముఁ గల్పించెను. అధునాతన యుగమున భగవల్లీలావతార ధారులైన శ్రీ త్యాగరాజాదు లనేకులు మహామహులు సంగీతమున క

ద్భుత వికాసమును గలుగఁజేసిరి. కాన భగవంతుఁడే సంగీతప్రియుండనుటలో సందియము లేదు.

భగవద్భక్తిని బెంపొందించు సాధనములలో సంగీతము ప్రధానమైన సాధనమై వెలయుచున్నది. భగవన్నామము సంగీత గేయముగాఁజేసి కావ్యమునందుపనిబంధించు కవి తానుదరించి పాఠకులఁ దరింపఁజేయును. గానోపయుక్తములగు ఛందోవిశేషములు సామవేదమునందే విస్తీర్ణత నొందియున్నవి. ఇప్పటి పదములు, జావళీలు, పాటలు మొదలగునవియు నిట్టివే. కాని యీ జావళీలు, పదములు మొదలైన వానియందు విషయము శృంగారప్రధానమైయుండును. సర్వప్రాణి సంవేద్యమగు శృంగారమును ముఖ్యముగాఁజేయుట ఖాద్యవిశేషము నెఱఁజూపి మత్స్యగులను వశముచేసికొనుటలు తద్వారా భగవద్భక్తి బద్ధుల జేయుటకే.

కవిగారు జంత్రగాత్ర ప్రదర్శనములందసమానపాండిత్యముగల వారు. కావ్యమును గేయముగాఁ జేయుటయే నీతని సంగీతవిద్యాపరిణతత్వమును వెల్లడి సేయుచున్నది. 'నిరాదరణ మేలా సరస్వతీ' (సరస్వతిరాగము) 'మనసా వృథా గరువమేలనే' (నందేశ్వరి) 'నాదబ్రహ్మోపాసన' (హరికాంభోజి) కాలేజీగరల్ అను నాటకములోని 'కరుణాంతరంగుని' (జోన్‌పూరి) 'మాతా! యెటులఁ గాపాడెదవో' (కాలింగడ) మొదలైన కృతులును, బాటలును దత్తద్రసానుగుణములగు రాగములతోఁ బొందుపఱచి తన సంగీతకళను సాహిత్యముతోఁ గలిపి 'సంగీతమపి సాహిత్యమ్' అను శాస్త్రోక్తిని దృఢముఁజేసిరి. 'పరబ్రహ్మ సచ్చిదానంద' (దర్బారీ కానడ) మిశ్రజాతి అట 18 అక్షరముల తాళముగల యీపాటను నూత్నముగా సరిచేసి వ్రాసిరి. ఇది గేయకావ్యములకు నూత్నమును నద్భుతమునునై విలసిల్లుచున్నది. ఇంకొకచో రామకథ నంతను నాఱు రాగములతో నొకే పాటలో 'ఆదౌరామ తపోవనాభి గమన' మ్మను సంస్కృత పద్యములోవలె సంగ్రహముగా వ్రాసి నిత్యపఠనోప యోగముగాఁజేసి యత్యంతల ననుగ్రహించిరి.


సంగీతప్రియులు లోకమున విలసన శీలురవలె యగపడుచున్నను వీరు రచించిన కొన్ని కృతులనుబట్టి వీరి భగవద్భక్తియు నంతర్ముఖత్వమును వ్యక్తములగుచున్నవి. శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ వేంకటగిరి మహారాజావారి యుత్తమోద్యోగస్థుల వలనను మన రాజధానియందలి ముఖ్యములైన సంస్థలయందును, వీరు బహూకరింపఁ బడిరనుటకు ముఖపత్రి చిత్రమునందుఁ గన్పట్టుచున్న సువర్ణముద్రికే దార్ఢ్యాణములైయున్నవి. గ్రామఫోను కంపెనీలవారును టాకీ ఫిల్ము కంపెనీలవారును వీరి కృతులను, పాటలను వినిన వెంటనే వారివారి జంత్రములయందుఁ బ్రకటించి యీకృతులకును. దద్రచయితలకును బ్రాముఖ్యము నొసంగిరని వారెంతయుఁ గొనియాడఁదగియున్నారు.

ఈ కృతులను స్వరపఱచుటకై తగిన ధనసంపత్తి లేమింజేసియుఁ గొంద అధ్యతలు తొందఱపెట్టుటంజేసియు వీరిందు సంగీత వైదుష్యమును వెల్లడించుటకై తగిన యవకాశము లేకపోవుటచే మొట్టమొదటి నాల్గుకృతులకే చిట్టస్వరములను జతచేసిరి. మున్ముందు ప్రకటింపఁబడు 'గానవారిధి' యను సంగీత గ్రంథమునందు రాగస్వరావళి మొదలు కృతులువఱకును, నీపుస్తకమునందు ముఖ్యములైన పాటలను దాళరాగస్వర ప్రస్తార సహితముగాను, వివరించియున్నారు. అట్టి గ్రంథరత్నము వెలువడుటకై యాంధ్రదేశమీ పుస్తకమును బరికించి పరిగ్రహించి తగిన ప్రోత్సాహము సేయక మానదని మా నమ్మకము.

సంగీత ప్రధానమగు కవిత్వములలో నచ్చటచ్చట జాతీయతను జూపుటకై విసంధులు రసపుష్టిగల వ్యావహారిక పదములు మొదలగునవి వాడుట యాచరణమైయున్నది. రసైకదృక్కులు నెఱసులనేఱి విరసులు కాఁజాలరు.

ఇట్లు,

కావ్యకంఠ గౌరి సూర్యనారాయణశాస్త్రి,
విశ్వనాథ అప్పలనరసింహశాస్త్రి
సాహిత్యశిరోమణి విద్వాన్.



కావ్యకంఠ
గౌరి సూర్యనారాయణశాస్త్రిగారు.

సాహిత్య శిరోమణి,
విశ్వనాథ అప్పలనరశింహ శాస్త్రిగారు.



ద్రోణంరాజు చినకామేశ్వరరావుగారు, బి. ఏ.
ఆర్టుడైరక్టరు.

FOREWORD.

Mr. G. Penchala Narasimharao has done a lasting service to the Andhra public by publishing this small volume of Kritis, Tharanas, Javalis, Padams and songs of the stage, composed by him in moments of ecstasy and inspiration. They are sweet and scientific, deep and devotional. The styles of the Dramatic songs are very attractive since they are mostly copied from Hindusthani and Maharatta originals but yet the wonderful way in which they are adapted to the Telugu language without either the diction or the rhymes sufffering their indispensable assonane is a matter of great study and labour. The onomatopoetic effects of some of his songs in the 'SOHRAB and RUSTUM' cannot be a matter easy achievement. It must have a firm back ground. Looking into that we see in him a man, though born with a silver spoon in his mouth, soon shuffled by the throws of destiny into the lap of adversity, and forced to eke out livelihood by the most unenviable toil of tilling the Ammanabrolu lands where they sow grain and reap stones. Not that lands are not fertile but all that remains of a year's labour in these days of low rates high taxes is nothing but stones to the unfortunate cultivator. His warbling notes of early boyhood attracted his Guru the Late Bezawada Kotilingam who led him through the arduous paths of Music. Though he could not present him at the pulpit and offer his prayers to the ruling deity, yet, he made him understand the Sādhana of it and the student too emasculated himself in the Yogic practice of the same. The great masters of music, Thyagaya, Dikshitar and Kshetraya, have come and gone. They have left to us a legacy so rich inexhaustible that it is even today, after several hundreds of years, often time questioned the how and why of many of them. Some are so hard and unyeilding that musicians have left off attempting to sing, because either the scheme could not be

understood or the intended molodies could not be produced. The predecessors of this Trinity are only mentioned but not heard. Perhaps, the recluse in his moods of trance or calm contemplation might have enjoyed that bliss. It is not earthly nor is it the possibility of us, the poor modern generations.

Mr. Narasimharao, is also endowed with a devotional nature and his Kritis abound with that sentiment. He has as good a knowledge of the secrets of that soul consuming passion, called love. Otherwise, how can he think of and compose songs of such enticing bewitchment as 'SAMAYAMU KADURA'? They are fit objects or a Shakespearean Duke to creave for and cry out, 'If music be the food of love, give me the surfeit of it'. In the enmeshing charm of these, if one is once caught, there is no hope of his ever getting out. They are done so cunningly and skilfully.

He has displayed a rare craftsmanship in the inlaid setting of every word in its own place and the dexterous wielding of the tala for some of the songs is a puzzle even to the most accomplished of musicians. Look at the song 'PARABRAHMA SACHIDANANDA', is Misra Jathi—Ata' with 18 letters.

Coming to his theatrical compositions, there is much to examine and admire. I have had the good fortune of follwoing him intimately in his construction of the songs for the play 'SOHRAB & RUSTUM'. I claim to be an ardent devotee of the histrionic art and I have been observing the progress of the Andhra stage for the last dozen and more years. Songs are,of course,sung by eminent actors too.I have also witnessed the maharatta stage where Balagandharva looms large. One thing used to be the common feature of both of these kindred communities. Whenever song had to be sung, the actor would come up almost to the front of the stage without a gesture or expression and pour out the sublime melodies in torrential velocity into the eagerly awaiting ears of the credulous audience. But to a critical observer the sight of it was a bit too painful. Mr. Narasimbarao achieved a different object. Himself being both the poet and the teacher he is able to see the absurdity of it and so his songs are replete with potentialities for action and expression. Look at the songs 3, 20, 21, 24 and 33. The wounded pride of Rustum, the success, intoxicated boasts of Sohrab, the war-field heroic and the grim resolution of the defeated Afrid and her spear-thrusts of wordy inituation of Rustum speak volumes of the poet's craft. The comic song No. 9 again credits him with the same capacity at treating a light theme. The prayer songs of Afrid sung at times of deep despondency are equally mellifluous. The love-born nature of Tamina's songs display an abundant affluence of love-crossed Huzeer are full of passion and emotion, wrought at a very high pitch.The Poet, I believe, worked himself to the fullest extent in these songs caring at the time for producing the greatest harmonies.

His songs for the two plays, 'The COLLEGE GIRL' and 'NARADA VIVAHAM', are also very beautiful. The devotional songs of Kanakarajeswari, Harinath baba and Ranga are very greatly responsible for the success and popularity of that play. The sensuous and flirting Ranga, with her ideas of free love and thinking run riot, conceived by the author from types of despicable degeneracy, is fully brought out in Mr. Narasimharao's creations. An ardent student of art, full but not overflown with the marks of tenacious study still left on her, any actor or actress can not but be keen and agil, while playing that part,Mr. Narasimharao's songs enable such a one, if not embarrassed with unweildy proportions to move and act freely and flourishingly even while singing. Such rendering of music to action is not within the reach of many an artist. That is the achievement of Mr. Narasimharao.

In 'NARADA VIVAHAM' Song No. 5, when, at the entrance of the Divine Musician, Narada, Lakshmi starts

up and leaves the company of Vishnu, the song put into'Narada's mouth is tuned to raga 'Malkhouse' and the galloping strides of the raga are excellently fitted to express the agitations of doubting heart. Then again song No. 10. is sung by Narada after he is transformed into a female, and the mournful ditty is most aptly fitted with 'Bhageswari'.

Thus we see in the author of these musical compositions an artist of rare capacity who has understood the secrets of verbal jugglery as well as metrical manipulation. His florid imagination, his keen observation of nature, and his free ramblings in the realms of romance, have enabled him to couch every feeling and emotion in a language at once sweet and soul-stirring. His great practice of the Harmonium coupled with his attractive voice have made him understand the melodies of sound and speech even in the embryo stage, these songs are able to catch the imagination of several of the Gramaphone Artists and several of these are already recorded by the Gramaphone Companies,

Mr. Narasimharao is a great seeker of Music and so he has started an institution a year back and dubbed it, 'The Sarada Musical institute.' Since there is already a good number of actors and musicians who have been trained by him he has thought himself competent to train lovers of the art on various instruments also. With that object in view he has opened the above institution. Owing to lack of funds and proper publicity, it cannot be as yet said to have succeeded. The author intends to subsidize the institution from the sales of the present publication. Considering the laudable nature of the object, I earnestly hope the Andhra Public would-freely and ungrudgingly encourage this young poet and musician in his attempts to revolutionize and rejuvenate the Andhra Music World. May God bless him and crown him with success in this commendable act of his!

(Sd.) DRONAMRAJU
CHINA KAMESWARA RAO, B. A.,
RAJAHMUNDRY.

AN APPRECIATION.

I have had close contact with Mr. Penchala Narasimha Rao, having had to conduct the dramas staged annually by our College for the benefit of the Poor Boys' FUND.

In the book of Krithis, Taranas and Stage songs, recently published, the author has shown his ability not only as a musician but also as a composer, for it is not every musician that is up to original composition. The latter requires genius of a special kind and command over language and prosody. If in addition to the musical seeting, the rules of prosody too are observed as Thyagaraja has done, the composition acquires a poetic value also. This principle seems to have been followed by the author in his KRITHIS especially. These, moreover, breathe the true spirit of devotion. He has also covered a large variety of RAGAMS and TALAMS, including some which are out-of-the-way, and so, difficult to handle. There is one special feature about the KRITHIS and TARANAS not elsewhere seen. The majority of books on music on the market including the so called self-instructors, belie the name. The learner can make nothing of them without a teacher; while, with a teacher, they are superfluous. Every one of the songs (Krithis and Taranas) has an introductory note mentioning its Melakartha, and the notes in the ascending and descending scale. Hence its 'SWARA' structure, and exact position in the classification of tunes are unmistakably determined. This is likely to add to the usefulness of the book in no small measure.

In the stage songs, Mr. Narasimha Rao has adopted the simpler plan of indexing them, and mentioning the well-known originals after which they have been composed,

specially noting those which have come in for gramophone recording. Here he has rightly dropped the swarams and musical flourishes which, though necessary in a krithis, are an infliction in a stage song, for action would be needlessly held up. In the subject-matter of his stage songs, Mr. Narasimha Rao has shown the versatility of his genius. The stage, being a reflection of real life, all sorts of situations arise involving the interplay of the most varied feelings-hatred, love, diplomacy, devotion and the like—all of which the author has successfully tackled. His first-hand study of Hindustani tunes has stood him in good stead here.

The book is altogether on new lines, and is sure to supply a want long felt by lovers of music in general, and of the stage in particular. Since this is intended to be the forerunner of more exhaustive treatises, it behoves the public to accord it the encouraging reception it deserves. Moreover, the age of 'talkies' which we have just entered upon, opens up a vista of vast possibilities for a genius like Mr. Narasimha Rao's.

I wish him every success.

Govt. Training College, RAJAHMUNDRY.

(Sd) B. PATTABHI RAMAYYA, M. A., L. T., Vidyabhushana, Sahityasaraswati.

అభిప్రాయము.

సంగీతోపాధ్యాయులగు శ్రీ గాలి పెంచల నరసింహారావుగారిని రంగస్థలద్వారమున బరిచయము గావించుకొనిన నాటఁగోలె వారి యసాధారణ గాన ప్రజ్ఞావిశేషముల కబ్బురమందుచు వారిహస్తములతో దిద్ది తీర్చిన నటకుల చాతుర్యముల కక్కజంపడుచు జంత్రగాత్ర ప్రదర్శనముల ముక్కాకలదేరి, వీరియందావాస మేర్పరచుకొనిన సంగీత విద్యా పరిణతత్వమునకు గడుంగడు మురియుచుందును.

వీరు, "శ్రీ శారదా మ్యూజికల్ ఇనిస్టిట్యూషన్" అను పేరఁదార్యత్రికాత్మకంబగు గాన సంస్థ నొకదానిని నెలకొలిపి తన్మూలమున పెక్కండ్రు విద్యార్థులను గానకళాప్రవీణులుగ నొనరించుచుండుటయే గాక, క్రొత్త పోకడలతో, నూత్న కళలతో, వినూత్నాలంకార సంశోభితంబగు "గానకళ" ను బ్రకటించి, యాంధ్రుల గౌరవాతిశయములను జూఱగొని, గానకళా మనీషులకు జిరస్మరణీయులగుటతో దాము జరితార్థులరై, గానకళా పిపాసువులగు నంతేవాసి గణంబును దరియింపఁజేసియున్నారు.

వీరిచే విరచితంబగు "గానకళ" సంగీతప్రపంచమున నెనలేని విలువ గణించి, రాణించి, మించినకీర్తిచంద్రికల వెలయించి, యంచితగాన సౌందర్యరసానుభూతిని జిత్రించి, తత్కర్తకు ఇతోధిక భోగభాగ్యముల బ్రసాదించు గావుతమని యభిలషించుచున్నాఁడను.

ఇట్లు

వక్తృత్వవిశారద,

పండిత బాలదారి వీరనారాయణదేవు.

ఓమ్.

సంగీతోత్పత్తి

శ్లో. ఓంకారంచ పరబ్రహ్మ యావదోంకార సంభవః
అకారోకార మాకార ఏతే సంగీత సంభవాః.

ఓంకారము పరబ్రహ్మస్వరూపము. ఆ ఓంకారమునందే యావజ్జగత్తు పుట్టెను. అందులో అకార, ఉకార, మకారములనే మూడక్షరముల వలన సంగీతము పుట్టెనని భావము. సంగీతము మార్గమని, దేశియని. రెండు విధములు. అందు మార్గమనగా ఈశ్వర ప్రణీతమై భరతఋషిచే ప్రకటింపబడిన సంగీతము మార్గమనంబడును. దేశి అనగా, ఆయా దేశసంబంధ మగురీతినిఆ యా దేశీయులను రంజింపజేయునది దేశి అనంబడును. గీత, వాద్య, నృత్యముల చేరికయే సంగీత మనంబడును. రాగము, స్వరము, తాళము, అనే మూటి చేరికయు సంగీతమనంబడును. గీతము, స్వరము, రాగము, ఈమూడున్ను నాదమును విడచియుండవుగాన యివి నాదాత్మకము, గీతము నాదాత్మకము వాద్యము నాదముయొక్క వివరణచే ప్రకాశింపబడుచున్నది. నృత్యము ,గీత వాద్యముల ననుసరించి యున్నదిగాన నీ మూడును నాదాధీనము. నాదమువలన అక్షరమును, అక్షరముచే పదమును, పదముచే వాక్యమును, వాక్యముచే లోకవ్యవహారమును, అగుటచే యావజ్జగత్తు నాదాధీనము.

రాగప్రస్తారము

రాగమనగా స్వర వర్ణములచే అలంకరింపబడి, జనుల చిత్తమును ఆనందింప జేయునట్టి ధ్వనివిశేషము రాగమనంబడును. రాగము, స్థాయి, ఆరోహి, అవరోహి, సంచారి, యని నాలుగు విధములు. అందు ఒక్కొక్క స్వరమును విళంబముగా నిలచి పాడుట స్థాయి యనంబడును. సరిగమ పదనిస యని క్రమముగా హెచ్చుట ఆరోహి యనంబడును. సనిదపమగరిస యని క్రమముగాతగ్గుట అవరోహి యనంబడును. ఈ మూటియొక్క చేరిక సంచారి యనంబడును. రాగములు షాడవ, ఔడవ, సంపూర్ణములని మూడు విధములు. అందు ఔడవము ఐదు స్వరములును, షాడవము ఆరుస్వరములును,

సంపూర్ణము సప్తస్వరములునుకలిగియుండును. ప్రధానరాగములు 72 మేళకర్తరాగములు కలవు. అందు 36 శుద్ధమధ్యమ రాగములు 36 ప్రతిమధ్యమ రాగములు. ఒక్కొక్క మేళకర్త రాగమునకు షాడవ, ఔడవ, సంపూర్ణ భేదములచే 484 జన్యరాగము లేర్పడెను. ఇట్లు 72 మేళకర్త రాగములకు 34848 జన్యరాగములు పుట్టెను. ఈ రాగములుగాక వక్రరాగముల నేకములుకలవు. పైవ్రాసిన సంపూర్ణ, షాడవ, ఔడవ, రాగములను నవి శుద్ధము, ఛాయాలగము, మిశ్రము అని ఒక్కొకటి మూడువిధములుంగా నున్నవి. శాస్త్రమందు చెప్పబడిన నియమప్రకారము పాడునట్టి రాగములు శుద్ధములనంబడును. అన్యరాగఛాయతో గలసిన రాగములు ఛాయాలగమనంబడును. శుద్ధఛాయాలగముతో చేరిన రాగములు మిశ్రము లనంబడును. మరియు రాగములకు రాగాంగ, ఉపాంగ, క్రియాంగ, దేశాంగములని నాలుగు భేదములుకలవు. దేశాంగమునే భాషాంగమనియు వాడుదురు. సంపూర్ణములైన మేళకర్తలు రాగాంగము. ఔడవ షాడవాది భేదములుకలవి ఉపాంగము. రాగస్వరములు వక్రముచే బుట్టినవి. క్రియాంగము రెండేసి రాగములు కలుపుటచే పుట్టినవి దేశాంగ మనంబడును. ఆయా రాగములకు న్యాసాంశగ్రహస్వరములు కలవు. వీట్లవలన రాగస్వరూపము చక్కగా నేర్పడుచున్నది.

తాళప్రస్తారము

తాళము భరతశాస్త్రమునందు పుట్టెను. దానిని కోహళాచార్యులను విద్వాంసుడు సకలలోకోప కారముకొరకు, నృత్యగీత వాద్యముల ప్రకాశింపజేయుటకై దశప్రాణములతో గూడిన తాళస్వరూపమును ప్రతిపాదించెను. అట్టితాళము నెవరు తెలియుదురో వారు సర్వేశ్వరరూపము తెలిసినవారగుదురు. నృత్యగీత వాద్యంబులచేతనే శివుని నటరాజని పేర్కొందురు. అట్టితాళము నెరుంగక నృత్యగీత వాద్యముల పాడెడువారు పురుషార్థములని శాస్త్రమందు చెప్పబడియున్నది. అట్టివారు ఘోరరౌరవాది నరకములపాలగుచున్నారు. కాలము, క్రియ, మానము, ఈమూటి చేరిక తాళము.

అందు మార్గము దేశియని రెండు విధములు. అందు ఒక్కొక్కటి శుద్ధము, సాలగము, సంకీర్ణము, అని మూడువిధములు. కాలము, మార్గము, క్రియ, అంగము, గ్రహము, జాతి, కళ, లయ, యతి, ప్రస్తారము, అను నీపది తాళమునకు ప్రాణములు.

కా ల ప్రా ణ ల క్ష ణ ము.

నూరు తామరరేకులను ఒకదానిపై నొకటి దొంతరగా జేర్చి పైనుండి క్రిందివరకు సూదిని గ్రుచ్చగా ఆ నూరురేకులు తెగినకాలము క్షణము. అట్టి క్షణములు ఎనిమిది ఒక లవము. అట్టి లవములు ఎనిమిది ఒక కాష్ఠ. అట్టి కాష్ఠలు ఎనిమిది ఒక నిమిషము. అట్టి నిమిషములు ఎనిమిది ఒక కళ. అట్టి కళలు రెండు ఒక చతుర్భాగము. అట్టి చతుర్భాగములు రెండు ఒక అనుద్రుతము. అట్టి అనుద్రుతములు రెండు ఒక ద్రుతము. అట్టి ద్రుతములు రెండు ఒక లఘువు. ఆలఘువులు రెండు ఒక గురువు. ఆలఘువులు మూడు ఒక ప్లుతము. ఆలఘువులు నాలుగు ఒక కాకపాదము. వీటివలన తాళము నిర్ణయింపబడుచున్నది. వీటిచే సప్త తాళములు అయిదుజాతులు కలిగెను. ఆసప్త తాళములను అయిదుజాతులచే పెంచి ముప్పదియైదు తాళము లేర్పరచిరి. ఇవిగాక నూటొక్క తాళనిర్ణయముగలదు.

నేనీ గ్రంథమునందు కొన్ని కర్నాటకరాగములును, హిందూస్తానిరాగములును, కొన్ని కర్నాటకతాళములును, హిందూస్తాని తాళములును నేనిందు వ్రాసిన కృతులకును పాటలకును ఉపయోగించితిని. హిందూస్తాని గాయకులు పాడెడి రాగములు, కర్నాటక రాగములు కొన్ని యేకీభవించియున్నను నామాంతర భేదములు మాత్రమే కన్పట్టుచున్నవి. మరికొన్ని రాగములు వారు ఒక రాగమునందింకొక రాగ మిమిడ్చి పాడునపుడు మిశ్రకాఫి. మిశ్రపీలు, మాండుజిల్లా, మాండుజోగియా, కమాచ్ మాండ్, తిలంగ్ దేశ్ అని వాడుదురు. కొన్ని రాగములు ఆరోహణావరోహణ క్రమనిర్ణయ మున్నను యితర కృతుల సహితము సర్వసాధారణముగా వాడుటంబ

ట్టి యిది మన రాగంబునకు ఫలానరాగ మవునని నిర్ణయించ లేకపోవుచున్నారము. వారు తాళంబుయొక్క మధ్యభాగంబున (సం) అని వాడుదురు. స్వరంబునకు బదులు తాళయుక్తంబుగా అకారంబున (తా) అని పాడుదురు. వారెన్ని ఆవృత్తులు తిరిగి వచ్చినను (సం) అనుదానికి మాత్రము సరిపోవలెను. వారి రాగతాళంబుల నీ దిగువ నుదహరించుచున్నాను. వెలువడనున్న 'గా న వా రి ధి' యను గ్రంథమున విపులంబుగా అన్ని విషయంబులు వ్రాయగలను.

హిందూస్తాని గాయకు లుపయోగించు రాగములు

శంకరాభరణమ్	మాలకాస్	తిలక్ కమోద్
కళ్యాణ్	హిండోల్	ఆసా
యమన్ కళ్యాణ్	తిలంగ్	పహాడి
హమీర్ కళ్యాణ్	ఖమాచ్	కళాముఖారి
శ్యామ్ కళ్యాణ్	ముల్తానీ	భజన్
జైమిన్ కళ్యాణ్	దేశ్	ఛాయానట్
కాఫి	అసావేరి	గాంధారి
బేహాగ్	పూర్వీ	జేజేవంతి
వసంత	జోన్‌పూరి	జంగ్లా
మాండ్	బహార్	ధనాసరి
ఆనందభైరవి	జోగియా	శ్రీరాగ్
ఆరభి	దుర్గా	సావని
కీర్వాణి	బిభాస్	కాఫిహోరి
హంసధ్వని	మాల్ గుంజి	ఘూర్జరి
ఖరహరప్రియ	ఖంబావతి	మాండ్ జోగి
గరుడధ్వని	బిలావల్	మాంఝ్ జిల్లా
ఝంఝూటి	అఠాణా	మాండ్ మిశ్ర

నాయకి	తోడి	కాఫిమిశ్రి
భైరవి	కాళింగడా	మిశ్రిఖీలు
భైరవో	మార్వ	కమాచ్ మాండ్
ఖీలు	శంకర	తిలంగ్ దేశ్
పూర్వీ	ధానీ	మాండుగర్భ
సాహుని	ఫరజ్	గౌడీసారంగ్
లలత్	భాగేసరీ	మియాకి మల్లార్
భూప్	భీమ్ ఫలాస్	సూర్ దాస్ మల్లార్
సారంగ్	కన్నడ	గౌడిమల్లార్
కిదార్		దర్బారీకానడ

హిందూస్తాని రాగములు.	కర్నాటక రాగములు.
శంకరాభరణమ్	శంకరాభరణము
కళ్యాణ్	కళ్యాణి
యమన్ కళ్యాణ్	యమునాకళ్యాణి
హమీర్ కళ్యాణ్	హమీరుకళ్యాణి
ష్యామ్ కళ్యాణ్	శ్యామకళ్యాణి
ఖరహరప్రియ	ఖరహరప్రియ
ఆనందభైరవి.	ఆనందభైరవి
హంసధ్వని	హంసధ్వని
గరుడధ్వని	గరుడధ్వని
కీర్వాణ్	కీర్వాణి
భ్యాగ్	బేహాగ్
వసంత	వసంత.
మాండ్	మాండు.

ఆరభి	ఆరభి
జంఝూటి	జంఝూటి
నాయకి	నాయకి
కాఫి	కాఫి
భైరవి (చ. రి. ప్రి. మ. చ. భై.)	హనుమతోడి (జన్యం)
భైరవో	మాయామాళవగౌళ
సాహుని	హంసానంది
భూప్	మోహన
సారంగ్	మధ్యమావతి
మాల్ కౌస్	హిందోళము
హిండోల్	సునాదవినోదిని
తిలంగ్	నాట
ఖమాచ్	హరికాంభోజి (జన్యం)
ముల్ తాని	పంతువరాళి
దేశ్	సురట
జోగియా } చ. రి. కై. ని.	{ మాయామాళవగౌళ
కాలింగడా	జన్యం
దుర్గా	శుద్ధసావేరి
బిభాస్	భూపాలము
మాల్ గుంజి	నాటకురంజి
ఖంబావతి	కాంభోజి
బిలావల్	బిలహరి
భాగేసరీ (ప.)	శ్రీరంజని
కన్నడ.	కన్నడ
భీమ్ ఫలాస్	నటభైరవి (జన్యం)
జింగ్లా	జింగ్లా
ఫరజ్	ఫరజు
ఖీల్	సింహేంద్రమధ్యము
లలత్ (ప్ర. మ.	లలిత

దర్బారీకన్నడ	దర్బారుకన్నడ
అసావేరి }	{ నటభైరవి (జన్యం)
జోన్ పూరి }	{ ఈరెంటికి కొద్దిలేదా
పూరి	కామవర్ధని

కర్నాటక సప్త తాళములు.

శ్లో॥ ధ్రువో మఠ్యరూపకశ్చ ఝంపా త్రిపుట ఏవచ
అటతాళే కతాళేచ సప్త తాళాః ప్రకీర్తితాః.

ఐదు జాతులు.


4 చతురశ్ర. 3 త్రిశ్ర. 7 మిశ్ర. 5 ఖండ. 9 సంకీర్ణజాతి

హిందూస్తాని తాళములు.		కర్నాటక తాళములు.
ద్రుపత్	12	చతురశ్ర—అట
త్రితాల్	16	చతురశ్ర—త్రిపుట
జప్ తాల్	10	మిశ్ర—జంపె
సుర్ ఫాగత	10	తురుజంపె
ఎక్కా	6	రూపకము
చౌతాల్	12	సంకీర్ణ—జంపె
అడాచౌతాల్	14	ఖండ—అట
రూపక్	7	మిశ్రజాతి (చతురశ్ర-జంపె)
పంజాబిటేకా	16	చతురశ్రిము
దాద్రా	6	త్రిశ్రజాతి
మత్ తాల్	11	సంకీర్ణ—రూపకము
ఫరోదస్త్ తాల్	9	ఖండ—త్రిపుట
లక్ష్మితాల్	18	సంకీర్ణ—త్రిపుట
రుద్రతాల్	17	ఖండ—ధ్రువ
జనానిసవారి	14	చతురశ్ర—ధ్రువ
మర్దానిసవారి	15	

హనుమంతతాల్. గజతాల్. మొదలైనతాళములు కొన్ని వాడుకయందు లేనివి కలవు.

శంకరాభరణము మేళకర్త.

C to C, 3 Octaves Harmonium.



హార్మోనియము వాద్యప్రకరణము.

హార్మోనియములు శంకరాభరణము మేళమనియును కళ్యాణి మేళమనియును రెండువిధములు కలవు. శంకరాభరణము మేళకర్త హార్మోనియము మొదటి శృతి మొదలు వరుసగా తెల్లమెట్లపై స రి గ మ ప ద ని స. అని వాయించిన శంకరాభరణము రాగమగును. దానిని (C. to C.) సి. టు సి. అని యందురు. దానినే శంకరాభరణము మేళకర్త హార్మోనియమందురు. కళ్యాణి మేళకర్త హార్మోనియము 4 వ శృతినుండి ప్రారంభమగును. అందు మొదటి తెల్లమెట్టునుంచి వరుసగా తెల్లమెట్లపై స రి గ మ ప ద ని స. అని వాయించిన కళ్యాణిరాగమగును. దానిని (F. to F.) యఫ్. టు యఫ్. అనియందురు. దానిని కళ్యాణి మేళకర్త హార్మోనియమందురు. సాధారణముగా హార్మోనియములు మూడుస్థాయి మొదలు ఐదు స్థాయులవరకు యుండును. స్థాయి యన షడ్జమము మొదలు పైషడ్జమము వరకు ఒకస్థాయియగును. దానినే (Octave) యాక్టివ్ అని యందురు. అందు మొదటిస్థాయి మంధ్రస్థాయి యనియు రెండవస్థాయి మధ్యమస్థాయి యనియు మూడవస్థాయి తారస్థాయి యనియును వాడుదురు. హార్మోనియమునకు మొదటి తెల్లమెట్టుమొదలు వరుస తెల్లమెట్లను నిండు శృతు

లనియును, పైనల్లమెట్లను అరశ్రుతులనియును వాడుదురు. హార్మోనియయము $1–1\frac{1}{2}$ $2–2\frac{1}{2}$ $3–4–4\frac{1}{2}$ $5–5\frac{1}{2}$ $6–6\frac{1}{2}$ 7. శ్రుతులని నిర్ణయించిరి. అందు 1 షడ్జమము, $1\frac{1}{2}$ శుద్ధరిషభము, 2 చతుశ్శ్రుతిరిషభము, (శుద్ధగాంధారము), $2\frac{1}{2}$ సాధారణగాంధారము (షట్శ్రుతిరిషభము), 3 అంతరగాంధారము, 4 శుద్ధమధ్యమము, $4\frac{1}{2}$ ప్రతిమధ్యమము, 5 పంచమము, $5\frac{1}{2}$ శుద్ధధైవతము, 6 చతుశ్శ్రుతిధైవతము (శుద్ధనిషాదము), $6\frac{1}{2}$ కైశికనిషాదము (షట్శ్రుతిధైవతము) 7 కాకలినిషాదము, 8 వ తెల్లమెట్టు పైషడ్జమమగును. హార్మోనియము వాద్యపరులు ప్రతివారును రాగస్వరావళి మొదలు రాగప్రస్తారముల వరకు ప్రతిశ్రుతియందును వాడుకచేయవలయును. శ్రుతిమారినయపుడు స్థానచలనమగుటచే వాద్యపరులకనేకులకు 1, 2 శ్రుతులయందు మాత్రమే సాధారణముగా వాయించుట అభ్యాసముండును. హార్మోనియముకు స్థాన నిర్ణయముండుటచే ప్రతివారికి మొదట శులభముగా గన్పడును. రానురాను తగిన యంతపరిశ్రమజేసినగాని రాగము వాయింపతగినంత జ్ఞానముకలుగదు. వీణ, ఫిడేలు మొదలగు తంత్రి వాద్యములకు శులభమార్గమొకటికలదు. వారికి కావలసిన శ్రుతికి బిరికీలు త్రిప్పుకొని శ్రుతిజేసుకొందురుగాని, వాటికి స్థానచలనము కలుగనేరదు. తంత్రివాద్యమునకు (వరీకు) అనగా జారు ఎక్కువగా బలుకుటకు మార్గమున్నది. హార్మోనియముకు స్ఫురితము ఎక్కువగా బలుకుటకు మాత్రమే అవకాశమున్నది హార్మోనియము వాద్యమును శాస్త్రజ్ఞులు సమ్మతించకపోయినను ప్రస్తుతకాలమున ప్రపంచమున సాధారణముగా హార్మోనియములేని గృహములేదు. గొప్ప గాయకులే సంగీత సభలయందు సాధారణముగా ఉపయోగించుచున్నారు.

హార్మోనియము నాటకరంగస్థలమునకు చాల ఉపయుక్తమై యున్నది. గానసభలకు నాటకములకు హరికథలకు మొదలగువాటికి సర్వసాధారణముగా వాడుచునేయున్నారు.

ఓమ్.

కృతులు.

గణపతి ప్రార్థన.

కాఫి — ఆదితాళము.

22 వ మేళకర్త — ఖరహరప్రియ జన్యము,

ఆరోహణము:— సరిగమ రిపమపదనిస

అవరోహణము:— సనిదప మగరిస.

పల్లవి:- , గజముఖ రూపా! వినుత ప్రతాపా!
, భుజగభూషణసుతా! త్రిభువన సన్నుతా! ॥గజ॥

అనుపల్లవి:- , ఆద్యంతముల కాధారంబగు
, వేల్పువని మన సార నుతింతును, ॥గజ॥

చరణము:- , అమరుల కెల్లను అధినాయకుడై
, ప్రమదగణములతోఁ గొలువైయుండెడు
, పార్వతీశ్వరుల అంకతలముపైఁ
, బఱగుచు భక్తుల నిరతముఁ బ్రోచెడు ॥గజ॥

చిట్టస్వరము.

నీదపమగరిస రిమపనిదనిపద – మపగమరిగసరి మగరిసనిసరిమ
పదనిస దనిసరి గరిసరినిసా, – , పదమపా, సరినిసా, రిమప, ॥గజ॥

సరస్వతి ప్రార్థన.

సరస్వతి — ఆదితాళము.

64 వ మేళకర్త — వాచస్పతి జన్యము

ఆరోహణము:— సరిమపదస.

అవరోహణము:— సనిదపమరిస.

పల్లవి:- నిరాదరణమే లా? సరస్వతి!
వరాలొసఁగి పరి పాలింపవేలా? ॥నిరా॥

అనుపల్లవి:- పరాత్పరవునీ వే, యని మొరలిడఁ
బరాకేల పరమ భక్తపోషణి! ॥నిరా॥

చరణము.— సురాసురులకై న నీమహిమ గనఁ
దరంబె నినుఁబొగ డ నెంతవాఁడను;
హరిహరాదులును నినుఁ గొల్తురుగద!
బిరానబ్రోవుము సరోజలోచని! ॥నిరా॥

చిట్టస్వరము.

సా,,—,, రిసనిదప సనిదపమ - పా,,—,, పమదపమరీమపద
సరిమరిసని దసరిసనిద పదసని - దప మపదపమరి సరిమరీమపద
సరిసనిదపాద దసనిదపమాప - దనిదపమరీస రిమపా,,—,,
మరిసనిదసాస వమరిసరిమామ - దపమరిమపాప పదసా,,—,,
సరీమరిసనిద దసారిసనిదప - పదాసనిదపమ మపాదపమరిస.
రిసాస మరీరి పమామదపాప - ,దరిసనిద దసనిదప మపదపద.

॥ నిరాదరణం ॥

నందీశ్వరి — ఆదితాళము.

22 వ మేళకర్త — ఖరహరప్రియ జన్యము.

ఆరోహణము:— సరిమదనిస.

అవరోహణము:— సనిదమగరిస.

పల్లవి:- ,,, మనసా!! వృధా గరువమేలనే?
మహారాజైయైన మనుజుండెగాదా! ॥మన॥

అనుపల్లవి:- మమతా భేదరహిత మాన్యులైనవారి
మనసె సాక్షిగాని మహిని వేరుగలదె? ॥మన॥

చరణము:- ధరణిలోన తాము తనరియుండువఱకె
తనయులాప్తులనుచుఁ దలఁచి కానలేరు
మహిని వెదకిచూడ మహిమ వేరుగలదె?
మదిని వేంకటేశు స్మరణమొకటెగాక! ॥మన॥

చిట్టస్వరము.

, , , సరిమాగరీమదమ - దానిమదని దనిసానిదనిసరిస
గరిసమగరి సనిదనీగరిసనిద - నిసానిదనిస రిసనిదమ సనిదమ
గనిదమగరి ॥ ॥మనసా॥

సరస్వతి — ఆదితాళము.

64 వ మేళకర్త —వాచస్పతి జన్యము.

ఆరోహణము:- సరిమపదస .

అవరోహణము:- సనిదపమరిస .

పల్లవి:- ,,, ఓంకార మహిమం బెరుఁగంగ లేక
అహంకారజలధిఁ మునిఁగిపోకె,మనసా!! ॥ఓం॥
అనుపల్లవి:- నిర్వికారగుణ నిశ్చలాత్మకుండౌ
సార్వభౌముఁడగు శ్రీ సాకేతవాసుని ॥ఓం॥
చరణము:- నిమిషభంగురంబౌ నీచతనువుకొరకై
అమిత దుఃఖసుఖము లనుభవింపనేల?
మమత విడచిచూడ మనసునందె లేడ?
విమల తేజుఁడైన వేంకటేశ్వరుని ॥ఓం॥

చిట్టస్వరము.

,,, దసనిదపపాప మద - పమరిరీరి రిపమరిస సనిదపద
సా ,, పసనిదపసాస దరి - సనిదరీరి రిపమరిసమామ రిమ
పా ,, రిదదపపపాప పస - సనిదదాద దరిరిసనిదపమ పద
సా ,, రిమపమరిస సరిమరి - సనిదప దరీసనిద పసానిదప
మనీదపమ ॥ ॥ ఓం ॥

హరికాంభోజి — ఆదితాళము.

28 వ మేళకర్త.

ఆరోహణము:— సరిగమపదనిస.

అవరోహణము:— సనిదప మగరిస.

పల్లవి:- , నాదబ్రహ్మోపాసనఁ జేయని
, బోధకులెటు వేదాంతులగుదురిల? ॥నాద॥
అనుపల్లవి:- , సాధన తెలియని క్రోధమానసులు
, సాధుజనులఁగని వాదనఁ జేతురు ॥నాద॥
చరధము:- , పరధన పరకాంతల నిమ్మహిలో
, నిరతము గోరెదు పరమ నీచులకు
, కరివరదుఁడు శ్రీ కరుణాకరుఁడౌ
, తిరుపతివాసుని స్మరణముఁదెలియునా? ॥నాద॥

శుద్ధసావేరి — ఆదితాళము.

29 వ మేళకర్త — ధీరశంకరాభరణము జన్యము.

ఆరోహణము:— సరిమపదస.

అవరోహణము:— సదపమరిస.

పల్లవి:- ,,, సంగీత జ్ఞానానందమే
సాయూజ్య సకల సంపత్కరంబౌ ॥సంగీత॥
అనుపల్లవి:- సంసారాబ్ధిమునిఁగి సహనంబు లేక
సంచరించు మానవబ్రతుకిదేల? ॥సంగీత॥
చరణము:- పాపపుణ్యభేదముల నెరుఁగలేక
పరులనాశ్రయించి బ్రతుకంగనేల!
పరమాత్మమాయా మహిమంబెరింగి
పరలోక సాధన సాధకంబౌ ॥సంగీత॥

కమాసు — ఆదితాళము.

28 వ మేళకర్త — హరికాంభోజి జన్యము.

ఆరోహణము:— సమగమపదనిస.

అవరోహణము:— సనిదపమగరిస.

పల్లవి:- ,,, వేంకటేశ్వర! నా సంకటము దీర్పర
పంకజాసనా! నీ ప్రాపుఁజేరితిరా ॥వేంక॥
అనుపల్లవి:- ఇతమెరుంగలేక మతివిహీనుఁడనై
పతితపావన! నీ భజనశాయనైతి ॥వేంక॥
చరణము:- పరమలోభుఁడనై పరుల నాశ్రయించి
కరవుదీఱక నీ మఱుఁగుఁజొచ్చితిని
పరమపురుష! నా పరితాపమార్చి
కరుణఁజూపివేగఁ, బరిపాలింపవేరా? ॥వేంక॥

కామవర్ధని — ఆదితాళము.

51 వ మేళకర్త.

ఆరోహణము:— సరిగమపదనిస.

అవరోహణము:— సనిదపమగరిస.

పల్లవి:- , పంకజనయనా! పరమపావనా!!
, సంకటహారణ! శ్రీ వేంకటరమణా!! ॥పంకజ॥
అనుపల్లవి:- , భక్తజనావన! భవభయహారణా!!
, ముక్తిప్రదాన! సద్భక్తినిదానా!! ॥పంకజ॥
చరణము:- , పాపసంఘ సం తాపాగ్నిలోఁ బడి
, పరమాత్మ!నిర్మన సారనుతింపక
, దురితాత్ములఁగూడి దుశ్చరితుఁడనై
, పరుషము లాడితి పాలింపవె నను ॥పంకజ॥

అఠాణా — జంపెతాళము.

29 వ మేళకర్త — ధీరశంకరాభరణము జన్యము.

ఆరోహణము:— సరిమపనిస.

అవరోహణము:— సనిదపమగరిస.

పల్లవి:- , శ్రీరామచంద్ర!ప్రభో!! శ్రితజనావనవిభో!!
, నిరతమంగళప్రభో!! నిరుపమానంద!విభో!! ॥శ్రీ॥

అనుపల్లవి:-, రారా! రవికులసోమ! రారా! సద్గుణధామ!
, రారా! తారకనామ! రారా! దశరథరామ! ॥శ్రీ॥

చరణము:-, సారహీనంబగు సం సారజలధిని మునిఁగి
, పారమార్థిక చింత నములేక నడచితిని
, కారుణ్యధామ! ఓ కరివరద! మాధవా!!
, క్షీరసాగరశయన! చింతలీడేర్పరా!! ॥శ్రీ॥

2. , సరసిజాక్షులతోడి సరసములె సుఖములని
, కరము నెమ్మదినమ్మి గడిపితిని ప్రాయమును
, తిరుపతీశుఁడ! నిన్ను స్థిరమతిఁ దలపకను
, ధరణిఁనడచితినయ్య! ధరణిజా నాయకా!! ॥శ్రీ॥

పంతువరాళి — ఆదితాళము.

45 వ మేళకర్త — శుభపంతువరాళి జన్యము.

ఆరోహణము:— సరిగమపదనిస.

అవరోహణము:— సనిదపమగరిస.

పల్లవి.- రాముని భజియింపవె మనసా!! శ్రీ ॥రాముని॥
పామరత్వమునం బడి చెడిపోకుము ॥రాముని॥

అనుపల్లవి తామసగుణ రహితుని ధర్మాత్ముని
సామాన్యునివలెం దలపకు మెపుడున్ ॥రాముని॥

చరణము:- కామక్రోధలోభ మోహాద్యంధుల
కేమియెఱుక? తన్మహిమముం గనుగొన
ప్రేమరహితులై నేమము లేకను
స్వామికృపకు పాత్రులుగాం జాలరు ॥రాముని॥

లలిత — ఆదితాళము.

17 వ మేళకర్త — సూర్యకాంతము జన్యము

ఆరోహణము:— సరిగమదనిస.

అవరోహణము:— సనిదమగరిస.

పల్లవి:- , ఎందుకై జన్మించితినో? యిలపైని
, ఎన్నాళ్ళకైనను మన్ననంగలయుటె ॥ఎం॥

అనుపల్లవి:- , పన్నగతల్పుని సన్నుతి సేయని
, అన్యులకెందును ధన్యతకలదే? ॥ఎం॥

చరణము:- , అందునిందునను ఎందుంగనిన గో
, విందుండె సముద్రుండై వెలుగుచుండెంగా
, సందియపడకను సర్వేశ్వరయని
, మందమతిని వీడి వందనమిడుమా! ॥ఎం॥

మార్గహిందోళము — ఆదితాళము.

20 వ మేళకర్త — నటభైరవి జన్యము.

ఆరోహణము:— సరిగమపదనిస.

అవరోహణము:— సనిదపమగస.

పల్లవి:- , మార్గములేదా!! మహిని దరింపంగ
, మార్గమెఱింగిమహాత్ములనంగనుస ॥న్మార్గ॥

అనుపల్లవి:-, బాల్యమందుననె, భక్తితో మెలంగిన
, బాలయోగి ప్రహ్లాదుండు నడచిన, ॥మార్గ॥

చరణము:-, లీలాశుక యోగీంద్రాదులు మును
, చాలంగ జగతిని సద్భక్తిని గన
, నీలమేఘశ్యాముని మదిందలంచుచు
, నిలచిన పూజ్యుల నిరత పరమపద ॥మార్గము॥

కమాసు — ఆదితాళము.

28 వ మేళకర్త — హరికాంభోజి జన్యము.

ఆరోహణము:— సమగమపదనిస.

అవరోహణము:— సనిదపమగరిస.

పల్లవి:- , ఆత్మనెఱింగిన, వేత్తలాదురుగ
, ఉత్తములైన మహాత్ములుభువింబర ॥మాత్మ॥

అనుపల్లవి:-, తత్త్వజ్ఞానమె ఆధ్యాత్మికమని
, సత్త్వరజస్తమో గుణరహితులు తమ ॥ఆత్మ॥

చరణము:-, స్వార్థత్యాగులు పుడమిని లేరా?
, అర్థుల మొఱలను ఆలకింపంగను
, వ్యర్థులగుచు వేదాంతులమని కామి
, తార్థంబుల భువిం గాంక్షింపక పర ॥మాత్మ॥

కేదారగౌళ — ఆదితాళము.

28 వ మేళకర్త — హరికాంభోజి జన్యము.

ఆరోహణము:— సరిమపనిస.

అవరోహణము:— సనిదపమగరిస.

పల్లవి:- , శ్రీమన్నారా యణుని మహిమఁగన
, సామాన్యుల కిల సాధ్యంబగునా? ॥శ్రీ॥

అనుపల్లవి:-, మందహాసమున వైకుంఠములో
, ఇందిరా వసుం ధరలతోఁ జెలఁగెడు ॥శ్రీ॥

చరణము:- , కష్టసుఖంబులఁ గాంక్షింపకహరి
, దుష్టశిక్షణా ర్థము భువిలోన
మత్స్యకూర్మవర హావతార శ్రీ
నారశింహా! వా మన! పరశురామ!
రామకృష్ణ! బౌ ద్ధ! కలికి! దశావ
తార ధారణము తనరఁగఁ జేసిన ॥శ్రీ॥

కుంతలవరాళి — ఆదితాళము.

28 వ మేళకర్త — హరికాంభోజిజన్యము.

ఆరోహణము — సమపదనిదస.

అవరోహణము — సనిదపమస.

పల్లవి:- , సత్యపరాయణా! సత్యనారాయణ!!
, నిత్యము మదినే నినుస్మరియింతును ॥స॥

అనుపల్లవి:- , రక్షించెడి దొర వని నినునమ్మితి
, సాక్షాత్కారము సంగుముదేవా!! ॥స॥

చరణము:- , అకలంకాత్మక! ఆద్యంతరహిత!
, సకలభక్తజన సన్నుతచరితా!!
, శంఖచక్రగదా పీతాంబరధర!
, శంకరనుత! వై కుంఠపురీశ్వర! ॥స॥

భైరవి — ఆదితాళము.

20 వ మేళకర్త — నటభైరవిజన్యము.

ఆరోహణము — సరిగమనిదనిస.

అవరోహణము — సనిదమగరిస.

పల్లవి:- , రామా! కృష్ణా! గోవిందా! యను
, నామసుధారస పానముఁజేయవె! ॥రా॥

అనుపల్లవి:- , కామాంతధచేఁ గన్నులఁగానక
, సామాన్యునివలె దలపఁకు మనసా! ॥రా!

చరణము:- , పరధన పరకాం తలపై నాశచేఁ
, బరుగిడ నేటికె? పరువు నశింపఁగఁ
, బరమపావనుని ప్రాపునుగోరుచు
, తిరుపతివేంకట రమణునిమదిలో ॥రా॥

కాఫి — ఆదితాళము.

22 వ మేళకర్త — ఖరహరప్రియ జన్యము.
ఆరోహణము:— సరిగమరిపమపదనిస.
అవరోహణము:— సనిదప మగరిస.

పల్లవి:- ,,, పరమాత్మా! శ్రీ దేవాధిదేవా!!
పరమపురుష! ఓ పతితపావనా!! ||పర||
అనుపల్లవి:- ఆపదుద్ధారకుఁ డనుచు మదినినమ్మి
నీపదంబులనె నిరతముఁ గొలుతును ||పర||
చరణము:- సారరహిత సం సారజలధి దాఁట
దారిఁగానలేక తల్లడిల్లుచు నే
నీరజాక్ష! ప్రోవ నిన్నె వేఁడుచుంటి;
తిరుపతి గిరీశా! వరద! వేంకటేశా!! ||పర||

కోకిలధ్వని — ఆదితాళము.

28 వ మేళకర్త — హరికాంభోజి జన్యము.
ఆరోహణము:— సరిగమదనిదస.
అవరోహణము:— సనిదనిపమగరిస.

పల్లవి:- ,,, కలిలోని మాయా మర్మంబులెఱిఁగి
కలలోనివార్త లని తెలియవే!! ||కలి||
అనుపల్లవి:- కలవాణులని కాంచనముఁగని
పలుగాకివై భ్రమపడకె మనసా!! ||కలి||
చరణము:- తల్లిదండ్రులని యిల్లువాకిలని
తలపోసి కా యము వృథగఁ గడపి
వెళ్ళిపోవునాఁడు వెంటనెవరు రారు;
మళ్లితిరిగిరామే మాయ తెలియలేక ||కలి||

నవరసకన్నడ — ఆదితాళము.

28 వ మేళకర్త — హరికాంభోజి జన్యము.
ఆరోహణము:— సగమపస.
అవరోహణము:— సనిదమగరిస.

పల్లవి:- , శంభో! శంకర! చంద్రశేఖర!
, అంభోజనయన! ఆర్తజనావన!! ||శంభో||
అనుపల్లవి:-, బృందారకనుత! బుధజన సన్నుత!
, నందివాహన! ఆ నందమయా!!శివ!! ||శంభో||
చరణము:-, జలనిధి నిర్మథ నమున జనించిన,
, హాలాహలమును లీలగ మ్రింగిన
, నీలకంఠ! శ్రీ కాళహస్తీశ్వర!
, ఫాలనేత్ర! త్రి శూలపాణి! శివ! శంభో||

శంకరాభరణము — ఆదితాళము.

29 వ మేళకర్త — ధీరశంకరాభరణము జన్యము.
ఆరోహణము:— సరిగమపదనిస.
అవరోహణము:— సదపమగరిస.

పల్లవి:- , హర!హర! మహాదేవ! శంభో! శంకరా!!
, పరిపరి విధములఁ బ్రణుతించెదనిను ||హర||
అనుపల్లవి:-, వరకపాలధర! వందిత చరణా!
, నిరతదయాపర నిర్మలచరితా! ||హర||
చరణము-, బాలుఁడైన మా ర్కండేయుని మొర
, లీలగ విని లిం గమున జనించియుఁ
, గాలుని బారిని కాపాడఁగ భువి
, యేలికవై మెల రారిన ఓప్రభూ! ||హర||

శ్రీరంజని—ఆదితాళము.

22 వ మేళకర్త-ఖరహరప్రియజన్యము.

ఆరోహణము— సరిగమదనిస.

అవరోహణము — సనిదమగరిస.

పల్లవి:- ,,, కల్లలాడి భువినిఁ గడుపునింపుకొనుచుఁ
దెల్లవారు దా రిని దెలియలేరు ॥క॥

అనుపల్లవి:- తల్లిదండ్రి నీవే యనుచు మదినినమ్మి
ఉల్లాసముగఁగా లముగడుపలేక ॥క॥

చరణము:- పల్లవాధరుల సల్లాపముల చేత
నుల్లమునుమఱచి ఉర్విఁదిరుగులాడి
మళ్ళీతిరిగిరాని మార్గమెఱుఁగలేక
తల్లడిల్లుచురునీ తనువుకొఱకునరులు॥క॥

చక్రవాకము — ఆదితాళము.

16వ మేళకర్త.

ఆరోహణము — సరిగమపదనిస.

అవరోహణము — సనిదపమగరిస.

పల్లవి:- ,,, సంగీతసంపత్తి దాయంబెఱింగి
పొంగిపొరలు నానం దాబ్ధిమునుఁగవే!! ॥సం॥

అనుపల్లవి:- సంగరహితులైన సాధుపోషణుండౌ
మంగళాంగుఁడగుశ్రీ మాధవునకుఁబ్రియమౌ ॥సం

చరణము:- స్నానసంధ్యా ద్యను ష్ఠానంబులేలా?
గానలోలుకరుణఁ బడయంగలేని
మానవునకు సులభ మార్గంబెఱుంగ
దీనరక్షకుని దరిఁజేర్చుభక్తి ॥సం॥

నాటకురంజి—ఆదితాళము.

28 వ మేళకర్త—హరికాంభోజిజన్యము.

ఆరోహణము:— సరిగమదనిపదనిస.

అవరోహణము:— సనిదమగస.

పల్లవి:- , బంటువనఁగనీ వే! శ్రీరాముని,
, వెంటనంటిదను జులనుమునిమిన ॥బంటు॥

అనుపల్లవి:- , మింటనునరిగెడు సూర్యునిగురునిఁగ
, నంటియుండి, శు శ్రూషలొనర్చిన ॥బంటు॥

చరణము:- , ఒంటరివై జల నిధినిదాఁటితివి
, తుంటరియగు న క్షయునిదునిమితివి
, కంటకుఁడగు దశ కంఠునెదుర్కొని
, మంటలచే లంకా పురిగాల్చిన ॥బంటు॥

2 , సీతారాముల పాదపద్మములె
, ప్రీతిగఁగొల్చిన శ్రీహనుమంతా!
, భీతమనుజులు నీ నామముదలచిన
, బ్రోతువనెడు బిరు దమునువహించిన ॥బంటు॥

3 , వంచకుఁడై అను జునిభార్యను వరి
, యించిన వాలిని ద్రుంపించితివిగా!
, కాంచనచేలుని దాసునిదాసుఁడౌ
, పెంచలనరసిం హుని రక్షించెడు ॥బంటు॥

సురట — జంపెతాళము.

28 వ మేళకర్త — హరికాంభోజి జన్యము.

ఆరోహణము:— సరిమపనిస.

అవరోహణము:— సనిదపమగపమరిస.

పల్లవి:- , వైకుంఠనిలయుని వర్ణింపఁగాఁ దరమె
, వనజాసనాదిసుర మునిగణంబులకైన ॥వై॥

అనుపల్లవి:- , అనవరతమును భక్తవరుల హృదయమునందు
, ఘనముగను వసియించి కడుమహిమలనుఁజూపు ॥వై॥

చరణము:- , ధరణి ధర్మోద్ధరణ పరిపాలనంబుకై
, దశరూపధారియై దనుజులను ద్రుంచివర
, స్థిరయశస్సులఁ గొనియు శ్రీవేంకటేశుఁడను
, బిరుదముచేఁ దిరుపతిలో వరదుఁడై వెలసిన ॥వై॥

సురట — ఆదితాళము.

28 వ మేళకర్త — హరికాంభోజి జన్యము.

ఆరోహణము:— సరిమపనిస.

అవరోహణము:— సనిదపమగపమరిస.

పల్లవి:- , హారతి గైకొను అంబుజనాభా!
, నీరజలోచన! నిరతము మంగళ, ॥హారతి॥

అనుపల్లవి:- , మారజనక! సుకు మారశరీరా!!
, తారహార! నవ వనమాలా ధర! ॥హారతి॥

చరణము:- , కరుణాసాగర! కౌస్తుభభూషణ!
, సురుచిర సన్నుత మునిజన పోషణ!
, పరమదయాకర! పాపవిభంజన!
, వరనారసింహ వందిత! కప్పూర ॥హారతి॥

ఓమ్.

తరానాలు.

శంకర—త్రితాల్.

29 వ మేళకర్త-ధీరశంకరాభరణము-జన్యము.

ఆరోహణము:—సగప నిదస.

అవరోహణము:—సనిదప గరిస.

ప॥ నాదిరిదిరిధారి తాధారి ధీం త నననన ॥నా॥
, ధీం త నననన తధీంత నననన ॥నా॥

అ॥ ధీంత నన ధీంత నన ధీంత నన న
తిరికిటతకు తిరికిటతకు ధుమకిట ధాధాకిడనకు ధాకిడనకుధా ॥నా॥

చ॥ తన దిరిన దిరిన తధీం ధీం తనన
నాదిరీ దీరీని తారె తాదారె తాధీంన
ఉదేర్న తదేర్న దేర్న దేర్న హా
దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్
ఘేతిరికిట తక్ తాక్ ధుమకిట తక్ కిడానకిడనకుతక్ ధా ॥నా॥
సాగపనిదసా గపనిదసా సాగగాపగాససానిసనిదప
పానిదాసగాససానిదపగప సానిదాపనీదగాపగరిసా॥నా॥

భ్యాగ్—త్రితాల్.

29 వ మేళకర్త:—ధీరశంకరాభరణము—జన్యము.

ఆరోహణము:—సగమపనిదనిస.

అవరోహణము:—సనిదప మగరిస.

ప॥ నాదిరి దిరితోం తాన   ధీం , , దేృం దేృం ॥నా॥

అ॥ దేరేనా తారె దాని   తదారె దాని దిర్ దిర్ ॥నా॥

చ॥ , ధిరధిర తాధిమ   తాధిమతుమతన

దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్   దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్

దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్   దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్ దిర్

ధిరధిర తాధిమ   తాధిమతుమతన

దేరేనోతారెదాని   తక్ ధినాం ధినాం తిరికిట

తాధీతూనాకిడనకు తిరికిట   తాధీతూనాకిడనకుతిరికిట

తాధీతూనాకిడనకు తిరికిట   ధాధాకిటధూమాకిటదిర్ దిర్

గమగరిసనిదని సరిగమపా ,,   దపమగరిసరిగమపదనిసా ,,

దనిసరిగమగరిసరిసనిదపదని   దగరిసనిదపసనిదపమగరిసా

నాదిరి దిరితోం తానధీం ॥

గౌడ్‌సారంగ్—త్రితాల్.

65 వ మేళకర్త:—మేచకల్యాణి జన్యము.

ఆరోహణము:—సగరిమగపమదపస.

అవరోహణము:—సదపమగమరిస.

ప॥ తన దిరిన దిరిన   తదేర్నా దానీ   ॥తన॥

తన దిరినా తన   దిరిన దిరి దిరిన   ॥తన॥

అ॥ నాదిరిదిరి ధారీ తాధారి   తధారి ధానీ

దిత్తానా తానన తాన   తధారె దానీ

తకతిరికిటతకుతళంగుధా,,   తకతిరికిటతకుతళంగుధా,,

తకతిరికిటతకుతళంగుధా,,   తళంగుధాతళంగుధాతళంగుధా॥తన॥

చ॥ యలలల యలలల   యలల యలలలల

దిరిదిరిదిరిదిరిదిరిదిరిదిరిదిరి   దిరిదిరిదిరిదిరిదిరిదిరిదిరిదిరి

ధాతిరికిడనకు ధాకిడనకుధా   ధాధాకిడనకుధాకిడ నకుధా

తక్ దినధినతకుధాతక్ దినధిన   తకుధాదినతకుధాధినతకుధా

తనదిరిన దిరిన తదేర్నా దానీ॥

తోడి:—జప్ తాల్.   మిశ్రజాతి:—జంపె.   10 అక్షరములు.

45 వ మేళకర్త:—శుభపంతువరాళి జన్యము.

ఆరోహణము:—సరిగమపదనిస.   అవరోహణము:—సనిదపమగరిస.

ప॥ తిరికిట తకధీం తనన తనదిరినా   దిరి   నా   ,,   ॥తి॥

అ॥ తధీం తనన తధీం తనన తధీ   ంత   నన   న న   ॥తి॥

చ॥ యలలలలల యలలలలల యల   లయ   లల   ల ల

దిరి దిరి దిరి దిరి దిరి దిరి దిరి దిరి దిరి దిరి దిరి దిరి దిరి దిరి   దిరి దిరి   దిరి దిరి   దిరి దిరి

ధాకిడనకుధా ధాధాకిడనకు ధాధాకిడనకుధాకిడ   నకుధా ధాధా   కిడనకు

తక్ తిరికిటతకతళాంగు తక్ తిరికిటతకతళాంగు తక్ తిరి   కిటతకు తళాంగు   తళాంగు

గమదనిపదాని మపదనిసా,, సరిగరి నిసరిస దనిసని   దనిదప మపదని   సా ,,

సరీగరిసనిద నిసాసనిదప దనీసనిదపమ గమదని   సాదని సాదని   సా ,,

ధాధాకిడనకు ధాకిడనకుధా తధీంధీం తనన తధీంధీ   మ్తనన తధీంధీ   మ్తనన   ॥తి॥

మాల్ కాస్-రూపక తాళము. సంకీర్ణజాతి:- 11 అక్షరములు.

20 వ మేళకర్త:—నటభైరవి జన్యము.

ఆరోహణము:—సగమదనిస.   అవరోహణము:—సనిదమగస

ప॥ నా   దిరి   దిరిదారీ తాధా,, రీ తానా   ॥నా॥

తా   ధా   ,, రీ తాధా ,, రీ తానానా   ॥నా॥

అ॥ ధీ   ం   తానానా తాధీం తానానా

ధీ   ం   తానానా తాధీం తానానా

ధీ   ం   తానానా తాధీం తానానా   ॥నా॥

2 తా   ధీ   ం దీం తానానా నానానా

తా   ధీ   ం దీం తానానా నానానా

తా   ధీ   ం దీం తానానా నానానా   ॥నా॥

చ॥ య   ల   లి యలలి   య ల ల ల ల

య   ల   ల ల ల ల   య ల ల ల ల

తా   ధీ   ం తానా తాధీం   తానానా

తా   ధీ   ం తానా తాధీం   తానానా

తా   ధీ   ం తానా తాధీం   తానానా

2 వ కాలము.

సా   గమ   ద గమద గమదని మదానిస దానిసా

దని   నిద   నిని మదద మదద గమదనిసా దనిసా

తక   దికి   తళాంగుతకతళాంగు తళాంగుతళాంగు

దిటి   దిటి   దిటి తనన   తనన   తనదిరినా దిరినా

3 వ కాలము.

ధాకిడ   నకుధుమ   కిడనకు దినతకు తక తిరి కిటతకు తక తిరికిటతకు

తక తిరికిటతకు తళంగు

తళంగు   తకతిరి   కిటతకుధా తళంగుతక తిరికిటతకుధా తళంగు

[తక తిరికిట తకుధా ,,   ॥నా॥

బేగేసరీ—త్రిపుటతాళము. సంకీర్ణజాతి. 13 అక్షరములు.

22 వ మేళకర్త:—ఖరహరప్రియ జన్యము.

ఆరోహణము:—సరిగమదనిస. అవరోహణము:—సనిదమపదమగరిస.

పా॥ ధీం -, , తనదిరిన దిరిదిరిన తధీ ం ధీం త నదిరిన ॥ధీం॥

అ॥ తనదిరినా తనదిరినా తనదిర తధీ ం ధీం త నదిరిన ॥ధీం॥

చ॥ యలలలలల యలలలలలలయలల లలల యలల య లలలల

తకతిరికిట తకతళాంగు తకతిరికిటతకతళాంగు తకతిరికిటతకతళాంగు తకతిరికిటతకుధా, తకతిరికిట తకుధా, తకతిరికిట తకుధా ॥ధీం॥

దనిసని దనిదమ గమదనిసా దనిసరిమగగరి రిససని నిదదప పమమగగరి సరిగమ దనిసా గమదని. సా ,,

సా-సా ,, సనిదప మగరిస. రీ-రీ ,, రిసనిదపమగరి గా. గా ,, మగరిస నిదపమ గమదని

పరిస నిసని దనిద మదమ గమదని సా ,, సా., , రీ ,, గా ,, గా ,, గమదని సాదని సాదని ॥ధీం॥

ద్విజేంద్రలాల్ రాయని వంగనాటకమునకు తెలుగున

శ్రీ శ్రీపాద కామేశ్వరరావుగారు రచించిన,

సోరాబు — రుస్తుము

అను

యుద్ధవీరుల చరిత్ర.

ఇందలి పాత్రలు.

పురుషులు.

రుస్తుము ...	...	...	పారశీకవీరుడు
సోరాబు	...	...	రుస్తుముకొడుకు
కైకాయుస్	...	...	పారశీక (ఇరాన్) రాజు
రాజు	...	...	తార్తార (తురాణ్) రాజు
గుస్తాహాము	...	...	ఇరాణ్ దుర్గాధ్యక్షుడు
హుజీరు	...	...	గుస్తాహాము సేనాధిపతి
హుమాన్, వర్మాన్	} ...	...	తార్తార సైన్యాధ్యక్షులు
విదూషకుడు	...	...	తార్తారరాజు చెలికాడు

స్త్రీలు

తామీనా	...	...	రుస్తుము భార్య
చెలులు	...	...	తామీనా చెలికత్తెలు
ఆఫ్రిద్	...	...	గుస్తాహాము కూతురు
రాణి	...	...	కైకాయుస్ భార్య

సొరాబు రుస్తుము నాటకము నందలి—పాటల లీస్టు.

నెం.	క్యారెక్టర్సు.	పాటలు.	రాగము.	తాళము.	వర్జనల్ పాటలు.	రికార్డుయిచ్చినవారు.
1	పార్థన	భక్తపోషణి	కిదార్	దాద్రా	స్వరపరిచినది.	
2	పార్థన	శ్రీమురళీధర	గౌడిసారంగ్	ధృపద్	స్వరపరిచినది	
3	కుసుమ	జగద్విఖ్యాతి	సారంగ్	త్రితాల్	స్వరపరిచినది	
4	రాణి	రాజ్యపాలన	కమాచ్	,,	స్వరపరచినది	
5	కైకాయుస్	రాజ్యాంధకారత	భాగేసరీ	జప్‌తాల్	ప్రేమనిజజన	మాస్టర్ శాంతారాం
6	తామినా	విరహాబ్ధిన్ యెటు	లలత్	త్రితాల్	స్వరపరిచినది	
7	చెలులు	ప్రియసఖివేగమె	భీమ్‌ఫలాస్	,,	బహారెచటు	జట్ శంకర్
8	రాజు	వీరుని పేర్వని	భ్యాగ్	,,	విషయవ్వాద	జట్ శకంర్
9	విదూషక	పౌరుషమెదలేక	భ్యాగ్	,,	ఫెహినీచోలీ	
10	తామినా	ప్రేమప్రపూర్ణ	తిలక్‌కమోద్	దాద్రా	ధూతీనసేహీ	బాలగంధర్వ
11	రుస్తుము	ఈసతిసోయగ	కాఫిమిశ్ర	త్రితాల్	సత్యవదే	బాలగంధర్వ

12	తామినా	ప్రాణనాధుసేవ	కాఫిమిశ్ర	త్రితాల్	రాధేక్రిష్ణబోలె	ప్రొ॥ నారాయణరావ్ వ్యాస్
13	సొరాబు	మాతాసద్గుణా	పహాడి	,,	మాయాసమజమే ఘోరక్ (మాయామశ్చీంద్రటాకి)	
14	సొరాబు	మాతామహానే	కళ్యాణి	,,	నేఃపుడేపయ	వే॥ గగ్గయ్యగారు
15	విదూషక	అవివేకముగల	మాండ్	,,	కాహేకో	
16	ఆఫ్రిద్	భక్తపాలా	కాఫి	,,	యిదినోజో	ప్యారాసాహెబ్
17	హుజీరు	ప్రణయజలధినే	మాల్‌కౌస్	,,	నీరభరన	ప్రొ॥ నారాయణరావ్ వ్యాస్
18	ఆఫ్రిద్	మానసచోర	హమీర్	,,	సగుణరమ్య	హీరాబాయ్‌బరోడ్కర్
19	హుజీరు	ప్రేమమోహనాంగి	బహార్	,,	పూలవాలె	ప్రొ॥ నారాయణరావ్ వ్యాస్
20	సొరాబు	దుర్మదాంధులగు	హిండోల్	,,	స్వరపరచినది:	
21	ఆఫ్రిద్	వీరులారణశూరు	సారంగ్	,,	స్వరపరచినది.	
22	,,	కారుణ్యనిధ దీనత	మాండ్	గర్భ దాద్రా	మమబంధుసఖా	పెండార్కర్

23	,,	పరమేశానర్దయ	మాండ్ జోగియా	త్రితాల్	అజితాకుంగడే	బాలగంధర్వ
24	,,	ప్రళయకాళభైరవ	భూప్	,,	స్వరపరిచినది.	
25	రాణి	రాజ్యభారము	అఠాణా	జప్ తాల్	ధిఃకారమనసా	పెండార్ కర్
26	కైకాయుస్	కడుదుడుకుతనము	అఠాణా	త్రితాల్	రణగగనసమర	
27	హుజీరు	దుర్వారపరాక్రమ	శంకరా	,,	స్వరపరిచినది.	
28	రుస్తుమ్ము	ఔరాయిటులన్	మియాకీమల్లార్	,,	సాధోమనకా	ప్రొ॥నారాయణరావ్ వ్యాస్
29	కైకాయుస్	వీరవరాతవశరణా	ఆసా	,,	టాకురుతవ	,,
30	ఆఫ్రిద్	మానినిమనసారయర్ల	భూప్	,,	శుమాహువాహై	శ్రీ॥హరీంద్రనాద్
31	తామీనా	రాడాయెనెప్రియ	బైరో	దాద్రా	జాగోబ్రిజి	ప్రొ॥నారాయణరావ్ వ్యాస్
32	ఆఫ్రిద్	విరహాబ్ధిన్ మెటు	కాఫి	త్రితాల్	కానాముఖసేన	
33	ఆఫ్రిద్	వీరాధివీరుడవు	సోహని	త్రితాల్	ధరకై సెభరబీక	

ఓమ్

ప్రార్థన.

కేదార్ —దాద్రా.

ప॥ భక్తపోషణీ! ముక్తిప్రదాయినీ! శక్తిస్వరూపిణి! ॥భక్త॥

అ॥ దీనావన పరాయణి! సుమధుర భాషిణీ!

పరాత్పరవు! ప్రపూతచరిత! పరమపావనీ! ॥భక్త॥

చ॥ ప్రణవస్వరూపిణీ! ప్రేమైకదాయినీ!

నిఖిలాఘతాపహారిణి! సకలార్థదాయినీ! ॥భక్త॥

ప్రార్థన.

గౌడిసారంగ్—ధృపత్.

ప॥ శ్రీ......మురళీధర! నాట్యమండలీశా! ॥శ్రీ॥

అ॥ పాపనాశ! భక్తపోష! భవ్యవిలాసా! రమేశ! ॥శ్రీ॥

చ॥ పరంజ్యోతీస్వరూపా! పరాత్పరా! భవసాగర

తరణా! సుగుణాభరణా! నమామి

తవశరణార్థుల దయగని బ్రోవుము

కమలదళనయన! కవిజనపోషక! ॥శ్రీ॥

రుస్తుము.

సారంగ్—త్రితాల్.

ప॥ జగద్విఖ్యాతి నలరెడు వీరుని

మెరుగలేక పోయిరిగద! మూరులు ॥జగ॥

అ॥ రుస్తుమ్మను పేర్వినమాత్రమున
శస్త్రమ్ముల త్యజియుంపరె శూరులు ॥జగ॥


చ॥ బాహుబలశౌర్య ప్రతాపాగ్ని కిం
ధనములఁజేయనె వైరివీరులను
సాహసమునయెదుట నిలచిపోరెడు
ధీవరుడెవడీ జగంబునందుఁ
సాగరతరంగ ములనలె చెలంగి
కరిపై నురికెడు హార్యక్షముగతి
సమరరంగభూమినిఁ జొరబడిన
విముఖులై చనరె సమరవీరులును జగ॥

రాణి.


కమాచ్—త్రితాల్

ప॥ రాజ్యపాలన విధమెరుగలేనీ
పూజ్యుడెటు ప్రజలపరిపాలించుఁ ॥రాజ్య॥

అ॥ ప్రజలయాదరణమే ప్రధానమని
ప్రజలకు తగిన సహాయముజేయచు
ప్రజలు రాజు కలసి మెలసి యుండిన
రాజ్యమే అల స్వర్గాధివైభము ॥రాజ్య॥



రాజుదర్బారు — రుస్తుము ప్రవేశము.



రాణి — కైకాయుస్.

కైకాయుస్.

భాగేసరీ—జప్ తాల్.

ప॥ రాజ్యాంధకారతన్ - త్యజియించితిని ప్రజల ॥రాజ్యా॥

అ॥ అనురాగ మహిమంబుగనుగొనగ లేనైతి ॥రాజ్య॥

చ॥ రాజ్యాంతే నరకం ధృవమ్మనెడు నార్యోక్తి
గ్రహియింపలేక కడు యిడుములకు లోనైతి ॥రాజ్యా॥

తామీనా.

లలత్ —త్రితాల్.

ప॥ విరహాబ్ధిన్ యెటు తరియింతున్ సఖి ॥విర॥

అ॥ అరనిముసమె యొక యుగముగదోచున్ ॥విర॥

చ॥ మనసారగ ప్రియకాంతుని కౌగిట
నలరెడు భాగ్యము కలదోలేదో
యెంతకాలమిటు వేదనజెందుచు
స్వాంతమునను యెంతని విలపింతున్ ॥విర॥

తామీనా చెలికత్తెలు.

భీన్ ఫలాస్—త్రితాల్

ప॥ ప్రియసఖివేగమెపోదము మంగళస్నానములను
జేయింతుమురా ॥ప్రియ॥

అ॥ పుష్పసుగంధము మేననలమెదము ప్రియు
ప్రేమను బడయుదు వికరా ॥ప్రియ॥

చ॥ మణిమయభూషణ భూషితవై నీ మదిరంజిల్లగ
ప్రియు దర్శింతువు
మానసచోరుని గనుగొనినంతనె మముమానస
మున మరచెదవో
విరహానలమున పరిచర్యలకే చెలులయవసరము
గలుగునుగా ॥ప్రియ॥

రాజు.

భ్యాగ్—త్రితాల్.

ప॥ వీరుని పేర్విని భీరునివలెనా ధీరత్వమువిడనాడుదునా ॥వీ॥
అ॥ కారణమేమిటు రుస్తుమురాగను నేరమేమియొనరించితిమి ॥వీ॥
చ॥ పారసీకరాజ్యమునకురుస్తుము బాసటయై లేకుండినచో
అధమాధముడగుకైకాయుసు నేహతభాగ్యునిగావింతునుగా
సతతమాతనికి నాదుపేరువిన సంక్షోభముగలిగించునుగా॥వీ॥

విదూషకుడు.

భ్యాగ్—త్రితాల్.

ప॥ పౌరుషమిలలేకన్ వీరుని పేర్విని పరువిడురాజేలా ॥పౌ॥
అ॥ ధీరుడనని గృహమున బీరములనుబలుకుటరాజునకగునే॥పౌ॥
రుస్తుమ్మననేమోయనుకొంటిని స్వాస్తతవిడి గుండెలు
దిగజారెన్ ॥పౌ॥
చ॥ రాజంతటివాడే వెరువన్ సాధ్యమెయెదుటన్ నేనిలువన్
బాబో భీకరమౌరూపము కనులన్ గనగన్
వెరపాయెన్ మదిజారెన్ ధరగూలన్ బడదన్నన్ ॥పౌ॥

తామినా.

తిలక్కమోద్—దాద్రా.

ప॥ ప్రేమపరిపూర్ణనైతిన్ నామనోహరునిగాంచన్ ॥ప్రేమ॥
అ॥ వీరాధివీరున్ కోరి తరియించి ధన్యనైతిన్
గాంభీర్యశౌర్యరాసిన్ కనులారగాంచనైతిన్ ॥ప్రేమ॥

రుస్తుము.

కాఫిజిల్లా—త్రితాల్.

ప॥ ఈసతిసోయగ మెన్నగతరమె ఎవ్వరికైన నిలన్ తరంబె ॥ఈ॥
అ॥ కుసుమకోమలన్ శశివదనన్ గనఅసమశరుని బారిన్ బడితినే
నెటులభరించెదనో మదిని నే ॥నెటుల॥ ॥ఈ॥

తామినా.

కాఫిమిశ్ర—త్రితాల్.

ప॥ ప్రాణనాథుసేవజేయన్ నోచనైతిగానే నోచనైతిగా॥నా॥
అ॥ యెంతకాలమిటు విలపింతున్ కాంతుదర్శనం బెపుడుజేతున్
కనికరము మదిలేకపోయెన్ స్మరణావశేషనైతిన్
యీజన్మమునను గాంచెదనో లేదో యేమిసేయుదున్
నేనేమిసేయుదున్ నా ॥ప్రా॥
చ॥ కోపమానాథుపై నీ యెపగిదిని నినుగాంతున్
న్యాయమా? యిటులవిడనాడన్ విరహాబ్ధినియెటు
తరియింపగనేర్తున్ హా మనోహరా ॥నా॥ ॥ప్రా॥

సోరాబు.

పహాడి—త్రితాల్.

ప॥ మాతా! సద్గుణాన్వితా! ॥మాతా॥
అ॥ యేల యిటుల మనసున వ్యధగనుటా ॥మాతా॥
చ॥ యెపుడుగాంచ నీనుమోమునందుఁ
యెద్దియో విచార మొదవుచుండున్ ॥మాతా॥

సోరాబు.

కల్యాణి—త్రితాల్.

ప॥ మాతా మహానే పయనంబై చని జనకుని దోడ్కొని
అరుదెంతున్ ॥మాతా॥
అ॥ రాజ్యమదాంధుండగు కైకాయుసు పీచమడచి పితృని
దర్శించెద ॥మాతా॥
చ॥ తండ్రినేను కలసినచో వైరుల తలలుదృంచి రాజ్యముల
గ్రహింపమె
ధరపై వీరాగ్రేసరులెవరన సోరాబు రుస్తుములేయని
పొగడగ ॥మాతా॥

విదూషకుడు.

మాండు—త్రితాల్.

ప॥ అవివేకముగలరాజునికడ ఆడంబరముకుక్కొదువేముండున్ ॥అ
అ॥ అనునయముగుమాటలచేతఁ అనుదినమునుగడుపగవచ్చుఁ
చ॥ మనసుండినమానముగాంచుఁ అనయముభోజనములభించుఁ
వినయంబులేనివాని విశ్వసింపరీ భువిపైనీ ॥అ॥

ఆఫ్రిద్.

కాఫి—త్రితాల్.

ప॥ భక్తపాలా! భవ్యశీలా! ముక్తివిలోలా! బ్రోవవేలా ॥భ॥
అ॥ పాపరహితా! పావనాత్మా! పరమపురుషా! యీశా! ॥భ॥
చ॥ నీనుమహిమంబెరుగఁ నాతరంబానా రమేశా! ॥భ॥

హుజీరు.

మాల్‌కౌస్—త్రితాల్.

ప॥ ప్రణయజలధినే తరించితినిగా ॥ప్ర॥
అ॥ మధురభాషిణీ! మనోహారిణీ! ॥ప్ర॥
చ॥ వీరుడనైనే పోరునకరిగిన
వైరులశిరముల ద్రెళ్ళగజేయన ॥ప్ర॥

ఆఫ్రిద్.

హమీర్—త్రితాల్.

ప॥ మానసచోర! సుధీర!! ॥మా॥
అ॥ కనులారగ నినుగాంచుటే భాగ్యమా ॥మా॥
చ॥ నవయౌవనసుకుమార శరీరా!
శశిముఖ! జితమదనాకారా!
సమరరంగ భుజసాహస వీరా!
రమణీమణి మానస సంచారా! మా॥

హాజీరు.

బహార్ — త్రితాల్.

ప॥ ప్రేమమోహనాంగివని నిన్ వరించి
తుదకిటు మోసపోతినిగా ॥ప్రే॥
అ॥ దుర్మోహంబున దుష్టునిగోరిన
కర్మఫలము ననుభవింపగాజేతుఁ ॥ప్రే॥

సోరాబు.

హిండోల్ — త్రితాల్.

ప॥ దుర్మదాంధులగు వైరులపై బడి
దుర్గశిఖరమును నుగ్గొనరింపుఁడు ॥దుర్మ॥
అ॥ ప్రజ్ఞాబలశౌర్య సాహసమునఁ
స్వర్గలోకమున కనుపుడు వైరుల ॥దుర్మ॥
చ॥ బాకుల డాలుల బల్లెంబులతో
అలుగుల విల్లుల కరమున ధరించి
మెరపుమెరయు చందమునపై నురికి
కరవాలములచె శిరముల నరకుడు
సోరాబుఅను పేర్వినిన మాత్రమున
హారుండైన వెరువడె రణభూమిన్. ॥దుర్మ॥

ఆఫ్రిద్.

సారంగ్ — త్రితాల్.

ప॥ వీరులార! రణశూరులార!
పోరాడుడు భుజశౌర్యసాహసమునన్ ॥వీరు॥



సొహరాబు — హుజీరు.



ఆఫ్రిద్.

అ॥ కారులుప్రేలెదు వైరులన్ దునిమి
కాలునికడ కంపుదు సత్వరమున ॥వీరు॥

చ॥ ఝల్లునరక్తము ద్రెళ్ళగజేయుదు
పదునగు బల్లెములను పైవిసరుచు
సదమదమగునటుల సైన్యంబుల
చెదరజేసి రణపాతమొనర్పుదు
నిర్భయముగా నిశ్చలముగా
నిలబడిపోరుదు రణరంగమున్ ॥వీరు॥

ఆఫ్రిద్.

మాండుగర్భ.

ప॥ కారుణ్యానిధీ! దీనతనై వేడినన్ బ్రోవుముజగధీశా!రమేశా!
అ॥ ఆపదలన్ బాపగనీభారముకాదా! దయజూడవదేలా? ॥కా॥
చ॥ విరహానలమునద్రోయ భావ్యమా? భరియింపగజాల ॥కా॥
అంధకారబంధురమే దేవా!!
సమ్మోహనకారుడవే!సాహసలోలా!కాఠిన్యమిదేలా!! ॥కా॥

ఆఫ్రిద్.

మాండుజోగియా—త్రితాల్.

ప॥ పరమేశా!! నన్ దయ గనవా!! ॥పర॥
అ॥ దరిలేకన్ వనిజేరన్ గలిగెన్ ॥పర॥
చ॥ ప్రియమగు తండ్రినశించెన్ అకటా జగధీశా!!
దుర్గముశత్రులచే జిక్కెన్ నిర్గమముకు దరిగనైతిన్
వైరము నెటుల సాధింతున్. ॥పర॥

ఆఫ్రిద్.

భూప్—త్రితాల్.

ప॥ ప్రళయకాలభైరవ మూర్తినివై
ప్రతిహింసాగ్నికి భస్మమొనర్తుఁ ॥ప్ర॥
అ॥ సొరాబుశిరమీ కరవాలమునకు
మెరగా నొనర్చి నురుముజేసెదను ॥ప్ర॥
చ॥ యుక్తాయుక్త వివేకశూన్యతఁ
వృద్ధజనకు ప్రాణముల గొందువా
వృద్ధివని పేర్వడసిన మాదుర్గము
బుద్ధిలేకిటుల బుగ్గిసేయుదువ
మానినియని నీ మనమున దలచితొ
యీనిన పులివలె నిఁకబళింతుఁ. ॥ప్ర॥

రాణీ.

అఠాణ—జప్ తాల్.

ప॥ రాజ్యభారము మోయనీ తరమౌన ॥రా॥
అ॥ అధికారినని ప్రజలత్యజియింప నగునే
సదమలాంతఃకరణ ప్రసరింపజేయకను ॥రా॥
చ॥ రాజనీతిని ప్రజలు కొనియాడవలదా
రాజ్యమేస్థిరమనుచు ప్రజయాదరణవీడి ॥రా॥

కైకాయుస్.

అఠాణ—త్రితాల్.

ప॥ కడు దుడుకుతనము తనకగునా ॥కడు॥
అ॥ నరపతినని తనమనమున దలుపక
పరుషవాక్యముల బలుకుట హితవగునా ॥కడు॥
చ॥ వీరుడనని కడుపొగరుతనమునఁ
వినయములేకిటులఁ జననగునా
చలము బలముచూచి మదిని పిరికిపడితిరా ॥కడు॥

హుజీరు.

శంకరా—త్రితాల్.

ప॥ దుర్వారపరాక్రమ విక్రముడగు
రుస్తుమునీ మస్తకమున్ ద్రుంచుఁ ॥దుర్వా॥
అ॥ క్రౌర్యముదీరగ నీదురక్తముచే
కార్యముసాధింపకనే పోదున ॥దుర్వా॥
చ॥ గర్వాంధ! దుర్విదగ్ధా!
నీశౌర్యము ధైర్యము సాగిరావికను
ఉర్విని బ్రతుకదలంచిన హుజీరు
వరియించిన ఆఫ్రీదును గోరెదొ ॥దుర్వా॥

రుస్తుము.

మియాకిమల్లార్—త్రితాల్.

ప॥ ఔరా! యిటులన్ బలుకనౌనా ॥ఔరా॥

అ॥ కామక్రోధ సంగత దుర్జనులౌ
రాజులనమ్మగ నగునా ననుగని ॥ఔరా॥

చ॥ కష్టసుఖంబుల నిరసించిన నను
నిష్ఠురముగ పదుగుర యెదుటన్ కడు
దుష్టుడై చెరను ద్రోయమనెనుగా
దుష్టుడై చెరను ద్రోయమనగ తన
భ్రష్టతమదిని దలంపక పోయెన్ ॥ఔరా॥

కైకాయుస్.

ఆసా—త్రితాల్.

ప॥ వీరవరా! తవశరణార్థిన్ నే ॥వీ॥

అ॥ అరమర లేటికి రణమొనరింపన్ సరగునజరుమాధీరా ॥వీ॥

చ॥ గర్వాంధుడనై నినునిందించితి సర్వమునీవేయని మది
నమ్మితి
పర్యాచకమని భావము నెంచకు శౌర్యసాహసుధీరా! ॥వీ॥

ఆఫ్రిద్.

భూప్—త్రితాల్.

ప॥ మానిని మనసారయన్ తరంబే
మహామహులునికైనన్ జగతిన్ ॥మాని॥

అ॥ మానినియన మదినే మనిదలచితో
మానినియే యిహపరసాధనమగు ॥మాని॥

చ॥ పురుష జీవలత పెంపొనరింపను
ప్రధానమగునది ప్రేయసియేకద
ప్రేయసి క్రోధాగ్నికి త్రిభువనములు
ప్రళయకాల విచ్ఛిన్నము నొందవె ॥మాని॥

తామీనా.

భైరో—దాద్రా.

ప॥ రాడాయెనె! ప్రియసుతుండు
రయమున జనకుని దోడ్కొని ॥రా॥

అ॥ నిస్తుల రణరంగమునన్ నిర్జిత అరివిక్రముడగు
రుస్తుముతనయుని కాపద నిక్షితికలుగన్ గలదా. ॥రా॥

ఆఫ్రిద్.

కాఫి—త్రితాల్.

ప॥ విరహాబ్ధిన్ యెటుల తరియింతున్ ॥వి॥

అ॥ వీరాధివీరు నెటుల మరతున్ ॥వి॥

చ॥ మొదటను నిను నేగాంచిన దాదిగ
మోహపాశబంధమునన్ జిక్కితి
ఓమారనిభశరీరా! మరుబారిన్ ద్రోయభావ్యమేరా!! ॥వి॥

ఆఫ్రీద్.

సోహని—త్రితాల్.

ప॥ వీరాధి వీరుడవు నీవా!! ॥వీరా॥
అ॥ వీరాధివీరుడని పొగునబారిన బీరుని జూడన్
వనితనయి నినుగసగ మనసగునె ! ఛీ!
పరిభవంబు నెదదలంచి మడియమేలుగద ॥వీరా॥
చ॥ బాలుని జయింప భయపడితివిగా!
యేలయిట్టి నీవాచాలత్వము
పారుబోతువనుచు ప్రజలుచాటరె!
పౌరుషంబు విడనాడగా తగునె!
మగువనంచు మదిదలంప వలదు
నేనె ఆతనిన్ జంపుదును ॥వీరా॥

కాలేజీ గరల్ లేక పాణిగ్రహణము.

అను

సాంఘిక నాటకరాజము.

ఇందలి పాత్రలు.

పురుషులు.

చిట్టిపంతులు	...	రంగ, కనకరాజేశ్వరి తండ్రి
అవధాన్లు	...	పురోహితుడు
ప్రభాకరుడు బి. యె.,	...	చిట్టిపంతులు కొడుకు
మనోహరుడు బి. యె.,	...	ఆయుర్వేదిక్ డాక్టరు. కథానాయకుడు)
పేరాజుపంతులు	...	పింఛను తహశీల్దారు
హరనాథభక్తుడు	...	యోగి
మూర్తి బి. యె., రామ్ బి. యె., వెంకటేశం బి. యె.,	...	కాలేజీగరల్ స్నేహితులు
హరిజనుడు	...	ప్రభాకరుని సేవకుడు

స్త్రీలు.


రంగ బి. యె.,	...	కాలేజీ గరల్
కనకరాజేశ్వరి	...	రంగ చెల్లెలు కథానాయకి
రామలక్ష్మి	...	చిట్టిపంతులు భార్య
మాణిక్యమ్మ	...	వృద్ధపూర్వసువాసిని
శకుంతల, యిందిర, సుందరి	...	కనకరాజేశ్వరి చెలికత్తెలు

కాలేజీగరల్ నాటకమునందలి పాటల లీస్టు.


నెం	క్యారెక్టర్లు.	పాటలు.	రాగము.	తాళము.	వర్జనల్ పాటలు.	రికార్డుయిచ్చినవారు.
1	ప్రార్థన	దేవా!నీవే	యమన్	రుద్రతాల్	దాతా తేరో	
2	అవధాన్లు	ధనమే ప్రధానం	భ్యాగ్	త్రితాల్	ఫెహెనీచోలీ	
3	కనకరాజేశ్వరి	వైకుంఠేశ	భాగేసరీ	జప్ తాల్	ఆతా మ్రాగ	బాలగంధర్వ
4	మనోహరుడు	ప్రేమమోహన	భ్యాగ్	త్రితాల్	సత్యసత్యనచ	బాలగంధర్వ
5	హరనాథభక్తుడు	శ్యామశరీర శ్రీ	భీంఫలాస్	,,	బావరెయాగె	మాష్టర్ లాబో
6	హరనాథభక్తుడు	ఇందిరారమణా	కిదార్	,,	నాదిరిదిరిధారీ (తరానా)	
7	కనకరాజేశ్వరి	కరుణాంతరంగుని	జోంపూరి	,,	స్వరపరిచినది	
8	కాలేజీగరల్	ప్రణయజలధి	తిలంగ్	,,	లపవిలాలాల	మాష్టర్ కిష్ణా
9	కాలేజీగరల్	మానసచోర	కాఫి	,,	ఉగిచికాకాంత	బాలగంధర్వ
10	కాలేజీగరల్	పురుషులకున్	సరస్వతి	,,	స్వరపరిచినది	

11	ప్రభాకరుడు	తల్లియేజగతి	మాల్కౌస్	త్రితాల్	ముఖమోర	
12	చిట్టిపంతులు	జగదీశా	కాలింగడా	,,	స్వరపరిచినది	
13	చిట్టిపంతులు	చనటైనె	భాగేసరి	జప్ తాల్	స్వరపరిచినది	
14	కనకరాజేశ్వరి	దేవాకావరావ	మాండు	త్రితాల్	త్యాగభాగసాంగ	బాలగంధర్వ
15	,,	శ్రీగోపాల	తిలక్‌కమోద్	జప్ తాల్	స్వరపరిచినది	
16	,,	ఎంతటిపాప	అసావేరి	రూపకము	స్వరపరిచినది	
17	,,	పరమపురుష	ముఖారి	ఖం॥త్రిపుట	స్వరపరిచినది	
18	,,	మురళీధర	భజర్	త్రితాల్	జగఝూటా	ఇదూబాల
19	,,	హరనాథా	భీంఫలాస్	,,	గోపాలాబాల	రెం॥ స॥నారాయణ
20	,,	శ్రీవైకుంఠహరే	యమన్	,,	అరబనగమా	మాష్టర్ మోదక్ (శ్యామసుందర్ టాకి)
21	కాలేజిగరల్	స్వేచ్ఛవిహారము	సారంగ్	,,	స్వరపరిచినది	
22	పేరాజుపంతులు	బరితెగియిటు	భూప్	,,	స్వరపరచినది	

23	పరిభాకగుడు	విధిచైదము	యమన్	తిశ్రితాల్	లాగేహృదయిా	ఏకచ్ ప్యాలా
24	ప్రభాకరుడు	పరమానంద	అఠాణా	,,	స్వరపరిచినది	
25	మనోహరుడు	జగదావనా	దుర్గా	,,	అవినాశిహా	ప్రొ॥ నా॥ వ్యాస్
26	కనక రాజేశ్వరి	హరనాథా	అఠాణా	,,	గానానాసుని హీరాబాయ్‌బరోడ్కర్	
27	కాలేజీగరల్	జగదూద్ధార	కాఫి	,,	జగదూద్ధారణా	శ్రీ॥ రాజయ్యంగారు
28	కాలేజీగరల్	భవదీయచరణ	కాఫి	,,	స్వరపరిచినది	
29	చిట్టిపంతులు	శ్రీసతీరమణా	భైరవి	,,	జిగర్కా—దుఃఖడె (లైలామజ్నూ టాకీ)	
30	హరనాధభక్తుడు	మాయాజగమిది	యమన్	,,	స్వరపరిచినది	
31	హరనాధభక్తుడు	హరనాధునిస్మరి	మాండు	,,	విషయవాద	ఇందూకాల
32	మంగళం					



సంగీతోపాధ్యాయ,
గాలి పెంచల నరసింహారావు.



శ్రీమాన్. రామ్. ౨౦౫. మూర్తి.

ప్రార్థన.

యమున్—రుద్రితాల్.

సంకీర్ణజాతి రూపకము. 11 అక్షరములు.

ప॥ దేవా! నీవే జగదూద్ధారుడవో ॥దేవా॥

అ॥ ఓంకారమయాకార నిరుపమాన! సుగుణా! ॥దేవా॥

చ॥ అఖిలజగతి కాధారుడవె కావా?

నిఖిలచరాచరములను సమభావుడవౌదువు ॥దేవా॥

2 జయహారనాధ! జయగురునాథ! పాగల్ మురళీ

శ్రీధరలోల కుసుమహారనాధ! బాబా! ॥దేవా॥

3 త్రిజగద్వ్యాపివి త్రిగుణాతీతుడవు

సనకసనందన వందిత పదయుగళుడవీవే కద ॥దేవా॥

అవధానులు.

భ్యాగ్—త్రితాల్.

ప॥ ధనమేప్రధానము ధనహీనునిగణింపరుగదజగతిన్ ॥ధ॥

అ॥ ధనహీనతచేతన్ మనమునకడుదుర్బుద్ధులబొగడొందున్ ॥ధ॥

చ॥ సర్వేశునియంతటివాడైనన్ సాగిలపడదేధనకాంక్షన్ ॥ధ॥

2 సృష్టింతురు నోటులనైనన్ కష్టములకు వెనుదీయరుగా

ఆహా! ధనమహిమన్ గనుగొనవశమే

ధనకాంతిన్ గనుగొన్ననన్ నిరసింపన్ మనసౌనా ॥ధ॥

కనకరాజేశ్వరి.

3. భాగేసరీ—జప్ తాల్.

ప॥ వైకుంఠేశ! లక్ష్మీరమణ! బ్రోవరావా ॥వై॥
అ॥ వనజాసనాది సురమునిజనమనోవాస! ॥వై॥
చ॥ అనవరతమును నీపదారవిందములనే
ఘనముగను నమ్మితిని కరుణాపయోనిధే! ॥వై॥

మనోహరుడు.

భ్యాగ్—త్రితాల్.

ప॥ ప్రేమమోహన సుధాలతాంగిని ॥ప్రేమ॥
అ॥ ప్రియకరమెసగగ దరిజేరితిగా ॥ప్రేమ॥
చ॥ ప్రేమాస్పదయా భామకౌగిలిని
ప్రణయారాధన మెపుడొనరింతునో ॥ప్రేమ॥

హారనాథభక్తుడు.

భీఁఫలాస్—త్రితాల్.

ప॥ శ్యామశరీర శ్రీకుసుమహారనాథ! ॥శ్యా॥
అ॥ నీమహామహిమనుగనుగొన బ్రహ్మేంద్రాదుల
కైననుతరమా ॥శ్యా॥
చ॥ జగదుద్ధారకకావగరావా సగుణాతీతుడవివేకావా
సుగుణములను కొనియాడగవశమా ॥శ్యా॥

హారనాథభక్తుడు.

కిదార్—త్రితాల్.

ప॥ ఇందిరారమణ! శ్రీకుసుమ హారనాథా! ॥ఇంది॥
అ॥ అమరాదివందితా! ఆర్తజనావన! శ్రీహరి! ॥ఇంది॥
చ॥ నీమహామహిమవర్ణింప యేరికి తరమా
కమలలోచనా! కంసమర్ధనా! బిరానరాననుబ్రోవా ॥ఇంది॥

కనకరాజేశ్వరి.

జోఁపూరి—త్రితాల్.

ప॥ కరుణాంతరంగుని ప్రణుతింపజాలని
బ్రతుకేలకాల్పనె జగతిఁ ఆశ్రిత ॥కరు॥
అ॥ పదవులకై పలుబాములబడుచును
పరమాత్మకృపగనలేకఁ ఆశ్రిత
చ॥ అరిషడ్వర్గాంతరంగ యుతులై
పరుషభావమున చరియించెడు నర
పశుజన్మము స్థిరమని దలంచి
శ్రీహరిపాదంబుల నిరతము దలుపని
బ్రతుకేలకాల్పనె జగతిన్ ఆశ్రిత ॥కరు॥

రంగ. (కాలేజీగరల్)

తిలంగు—త్రితాల్.

ప॥ ప్రణయజలధి తరియింపగా నౌనె ॥ప్రణ॥
అ॥ బ్రహ్మేంద్రాది రుద్రాదులకైనఁ
తరుణిమానసము కనుగొనవశమా ॥ప్రణ॥


చ॥ స్త్రీ స్వాతంత్ర్యము స్థిరమగుజగతిఁ
ప్రేమసంఘములు ప్రబలెడు గాతఁ ॥ప్రే॥

రంగ. (కాలేజీ గరల్)
కాఫి—త్రితాల్.

ప॥ మానసచోరాసుధీరా నన్ బ్రోవవేలా ॥మా॥
అ॥ ప్రాణసమానంబౌనిన్ తనివిదీరగాంచకయున్నఁ
జగతిన్ నేబ్రతుకఁగలనే విరహాబ్ధిఁ యెటుతరియింతున్ ॥మా॥

రంగ. (కాలేజిగరల్)
సరస్వతి—త్రితాల్

ప॥ పురుషులకుఁగల స్వాతంత్ర్యము ధర
స్త్రీలకుండతగదా ॥పు॥
అ॥ పురుషుని ప్రాభవకీర్తి చంద్రికల
వృద్ధిఁ వని ప్రకాశమానం బౌటకు
పవిత్రములమగు స్త్రీయేయని తలపరు
ప్రణయత్వము గణుతింతురు మూఢులు ॥పురు॥
చ॥ ప్రేమమయాలమే సర్వప్రపంచము
పరవశులై చదువరులమటంచును
పురుషుడొనర్చెడు పుణ్యపాపముల
పాల్గొనుటకు మాత్రమెయుంటిమి స్త్రీలమా ॥పురు॥



మూర్తి ఫొటోకెమికల్ త్రావి మరణించు సమయమున రంగ, రావ్, మోహనులు ప్రవేశించి పశ్చాత్తాపపడుట.



ప్రభాకరుడు.

మాల్ కౌస్—త్రితాల్.

ప॥ తల్లియే జగతి దైవము బోలును ॥తల్లి॥
అ॥ తల్లిని మించిన దిలమరి కలదే ॥తల్లి॥
చ॥ తల్లిప్రేమ తరుగనిదై వెలయుఁ
తల్లిలేని బ్రతుకేటికి ధరపై
సల్లలితామృత సమభావముగల ॥తల్లి॥

చిట్టిపంతులు.

కాలింగడా—తిృతాల్.

ప॥ జగదీశా! ననుబ్రోవగరావా? ॥జగ॥
అ॥ నిగమాగమనుతా! నిర్మలచరితా! ॥జగ॥
చ॥ ధనకాంక్షచే తనయుల బానిసలుగ
యొనరగనిడి మనమున బెగడొందితి
అనయము మంగళప్రదమా గృహమును
కనలగనే స్మశానముగ నొనర్చితి ॥జగ॥

చిట్టిపంతులు.

భాగేసరీ—జప్ తాల్.

ప॥ చనటినై రంగను ప్రభాకరునిచద్రివించి
ధనమానమును పరిత్యజియింపగా నైతి ॥చన॥

అ॥ తనయులను బి ఏ బి యల్ ప్యాసుజేయించి
ఘనమైనవంశమును గంగపాల్ జేసితిని ॥చన॥

చ॥ పనిమాలివిధవ రాల్నిటుల చదివింపగా
తనమానమునువీడి తగస్నేహితులగూడి
తనరంగపైరులని తారతమ్యమువిడచి
అనవరతమును తిగిగి అధమురాలైపోయె ॥చన॥

కనకరాజేశ్వరి.

మాండు—త్రితాల్.

ప॥ దేవా! కావరావదయలేదా బ్రోవగా ॥దేవ॥

సాకి॥ పూర్ణవిరాగ! నిజసుఖత్యాగ! పరానురాగ!
నిరతభోగ! ॥దేవా॥

2 విశ్వవిధాత! విమలఖ్యాత! భక్తివినేత!
ముక్తిప్రదాత! ॥దేవా॥

కనకరాజేశ్వరి

తిలక్ కమోద్—జప్ తాల్

ప॥ శ్రీగోపాలా! బాల్లాక్రిష్ణా!
శ్రితజనపరిపాలన! సేవితదీనావనా! ॥శ్రీ॥

అ॥ యెటుల నామనోహరు దరిజేరగజేసెదో
జనకునలతదీరగ మముపాలింపరావే ॥శ్రీ॥

కనకరాజేశ్వరి.

అసావేరి—రూపకము.

ప॥ ఎంతటిపాపచిత్తనో నేనైతి ॥ఎం॥

అ॥ యీబాధలనే అకటా హరనాధా! నేనోర్వ ॥ఎం॥

చ॥ భరియింపజాల కరుణాసాగర!
పరితాప జలధిలోబడి కుందగానేనైతి ॥ఎం॥

కనకరాజేశ్వరి.

ముఖారి—త్రిపుట.

ఖండజాతి 9 అక్షరములు.

ప॥ పరమపురుష! యో హరనాధగురూ!
కావగరావా సుఖదాయకముగ దేవా! ॥పర॥

అ॥ నాపై దయగనవేలా యీలీలా
పాలింపగ జాలమిదేలా యీవేళా ॥పర॥

చ॥ నిరతమెన్నని నామమే స్మరింతును
మరచినాడవో పరాకునను గనగా
పాలింపగరావా యో హరనాధా!
నాపైదయగనవేలా యీలీలా
పాలింపగ జాలమిదేలా యీవేళా ॥పర॥

కనకరాజేశ్వరి.
భజన—త్రితాల్.

ప॥ మురళీధర! మాధవ! బ్రోవగా దర్శనంబొసగితివా ॥ము॥

చ॥ నీమృదుపదములె నిరతము నామది స్థిరమని నమ్మితి
దేవా!

బ్రోవవా దరిలేనినన్ కుసుమహారనాధా! యనన్
జాలికలుగదదేలా? ॥ము॥

2 పుష్పసుగంధములను గైకొనవా పూతచరితా! దేవా!
కోపమా నాపాపమా టాకురుహారనాధా! యనన్
పలుకరింపవదేలా? ॥ము॥

3 ఆపదుద్ధారుడ! నీవేకావా ఆర్తుల మొరవినలేవా?
తాపమా విపరీతమా దీనజన పరిపాలనా!
దిక్కు-నీవేకావా? ॥ము॥

కనకరాజేశ్వరి.
భీన్‌ఫలాస్—త్రితాల్.

ప॥ హారనాధా! బ్రోవరావా? ॥హా॥


అ॥ సరసిజనేత్రా! సన్నుతచరితా! ॥హా॥

చ॥ నిరవధి సుఖదాయకుడ వనుచుమది
స్మరయించెద కరుణాలవాల! ॥హా॥

2 పరమపురుష! నీమృదుపదంబులకు
పూజలొనర్తును పూతచరిత! ॥హా॥



కనకరాజేశ్వరి హారనాధుని భజన సేయుచుండ రంగ. రామ్. మోహనులు ప్రవేశించుట.



మహేశ్వర్. కనకరాజేశ్వరి వివాహమునకొచ్చినవారు,
అందరి యెదుట వివాహపు మాలను కనక యందుచుండుట.

కనకరాజేశ్వరి.

యామన్—త్రితాల్.

ప॥ శ్రీవైకుంఠహారే! హరనాథా!
శ్రితజనమందారా! కుసుమహార! ॥శ్రీ॥

అ॥ నీనామామృతస్మరణామృతపానమే
నిరతముగోరెదుదు నిర్మలచరితా!
రామా! కృష్ణా! గోవిందా! యను
నామమె స్మరియింతుర్ మనంబున ॥శ్రీ॥

చ॥ భవభయభంజన! భక్తనిరంజన!
పరమపురుష! నీదరిజేర్పుమునన్
పరివిమలమగునీ మృదుపదముల నే
ప్రణుతులొనర్చెదను కృపాంబుధే! ॥శ్రీ॥

రంగ (కాలేజీగరల్)

సారంగ్—త్రితాల్.

ప॥ స్వేచ్ఛవిహారము పురుషులకేనా స్త్రీలకుండతగదా? ॥స్వే॥

అ॥ స్త్రీలకుగల స్వాతంత్ర్యముగని
పురుషులు పలువిధముల బలుకుట న్యాయమా? ॥స్వే॥

చ॥ పురుషులొనర్చెడు పాపకృత్యముల
పరిశీలింపగ దేవుడులేడా?
పరస్త్రీలనుగని పరిహాసించెదరు
పరువుప్రతిష్టల పాటింపరుగా ॥స్వే॥

2 చదువరులమని సంతసించుచును
అధములవలె చరియింతురుకొందరు
చదువుకు లోకజ్ఞానమునకుగల
తారతమ్యమును తలపోయరుగా ॥స్వే॥

పేర్రాజు పంతులు.

భూప్—త్రితాల్.

ప॥ తెగించితిరుగుట తగునా
బరితెగియిటు తిరుగుట తగునా ॥బరితెగి॥
అ॥ అరమరలేకను కులకాంతలమని
పరపురుషులవెంటను బడితిరుగుట
పరువుప్రతిష్టల పరిపాటింపక
చరియించుట స్త్రీలకుహితవగునా ॥తెగించి॥
చ॥ కాళ్ళకు కండ్లకు జోడులు ధరించి
తుళ్ళిపడుచు భోగము తొత్తులవలె
వళ్ళెరుగక పురుషులతో షికారుల
కళ్ళుపైకెక్క చదువుకు ఫలితము ॥తెగించి॥
2 అసమానంబౌ భారతభూమికి
విషపురుగులవలె యుద్భవించి యిటు
పసరమువలె చరియించుట భావ్యమ
పవిత్రమగు పాతివ్రత్యమువిడి ॥తెగించి॥

ప్రభాకరుడు.

యమఁ—త్రితాల్.

ప॥ విధిచైదము గనవశమే జగతిన్ ॥విధి॥
అ॥ జననమరణసుఖదుఃఖాబ్ధిని బడు ॥విధి॥
చ॥ యోగులత్యాగుల భోగులజేయుఁ
రాగరహితు లనురాగులజేయుఁ ॥విధి॥
2 ధనికుని దారిద్రాబ్ధినిముంచుఁ
దారిద్రునికడు ధనికునిజేయుఁ ॥విధి॥

ప్రభాకరుడు.

అఠాణా—త్రితాల్.

ప॥ పరమానంద స్వరూపా! ॥పర॥
అ॥ కరివరదా! కరుణింపవదేలా? ॥పర॥
చ॥ సరసిజనయనా! సన్నుతచరణా!
పరమపురుష! నిను నిరతము దలతును ॥పర॥

మనోహరుడు.

దుర్గా—త్రితాల్.

ప॥ జగదావనా! నీ మహిమన్
తెలియంగన్ తరమే గనగన్ జగతిఁ ॥జగ॥
అ॥ ధన్యుండనైతిఁ తరుణీమణిఁ గోరఁ
దైవకృపనేటికిన్ సమకూరన్ గలిగెఁ ॥జగ॥

కనకరాజేశ్వరి.

అఠాణా—త్రితాల్.

ప॥ హరనాథా! తరించితి నీకృపచేత నెగాదా ॥హర॥

అ॥ సుకుమారకారా!

చ॥ సుకుమారకారుఁ ధీరున్ కోరంగఁ మదిగల

కోరిక దీరెఁ ॥హర॥

రంగ. (కాలేజీగరల్)

కాఫి—త్రితాల్.

ప॥ జగదుద్ధార! శ్రీ కుసుమహరనాథా! ॥జగ॥

అ॥ నిగమాగమనుతా! నిర్మలచరితా!

నగధరవందితా! నళినదళనేత్రా! ॥జగ॥

చ॥ ఖగవాహననుతా! కవిజనపూజితా!

అగణితగుణావనా! అకలంకాత్మకా! ॥జగ॥

2 జగతినియీవిధి వగవఁ జాలనూ

పగజూపక నఁ పాలింపరావా ॥జగ॥

రంగ. (కాలేజీగరల్)

కాఫి—త్రితాల్.

ప॥ భవదీయచరణసేవామృతమొసగినన్

దన్యుఁజేయుమయ్యా ॥భవదీయ॥

అ॥ దురితసంయుంతంబగు నాజీవిత

దారిద్ర్యముతొలగింపగరావా (దురిత)

దారిద్ర్యము తొలగింపగనేడు ॥త్వదీయ॥

చ॥ యింతటి విద్యావతినై

అజ్ఞానతిమిరమున నణగియుంటిగా

బేలనొచు నాశీలము బాసితి

చాలగపరితాపం బిటుల గలిగెన్ తరింప ॥త్వదీయ॥

చిట్టిపంతులు.

భైరవి—త్రితాల్.

ప॥ శ్రీసతిరమణా! శ్రితజనకరుణా!

పాతకహరణా! పాలింపవేనఁ ॥శ్రీ॥

అ॥ భూసురుడొనన్ నీగతిజేయఁ

పాపమదేమో పరమాత్మా! యెరుగఁ ॥శ్రీ॥

సాకి॥ ధనకాంక్షచే తనయుల నొరులకమ్మితిన్

ఘనమగు పాపకూప సంతాపముఁ బొందితిఁ. ॥శ్రీ॥

హరనాథభక్తుడు.

మాండ్—త్రితాల్.

ప॥ హరనాథుని స్మరియించినవారికి

పరమసుఖం బొనగూడున్ ॥హర॥

అ॥ పరమభక్తులను నిరతముబ్రోచెడు

పతితపావనా! పరమాత్మా! ॥హర॥

చ॥ సాధుజనావన! సంత్రాణుడవని

సతతముమదినే స్మరియింతున్ ॥హర॥

సాకి॥ శ్రీకుసుమ హరనాథ! పరమకరుణానిధే!

పరితాపజలధి తరియింప పరమబాంధవుడవీవే ॥హర॥

హరనాథభక్తుడు.
యమన్—త్రితాల్,

ప॥ మాయాజగమిది మనసా!
దీక్షకై భ్రమజెందకుమా ॥మా॥
అ॥ ఆశపాశబంధముల దగులకుమా
అనయము సాధులమైత్రిని గనుమా
ఘోరపాపసంసారమునన్ బడి
దారిగానకిటు తపియింపకుమా ॥మా॥
చ॥ సర్వప్రపంచము మిథ్యయటంచును
సకలభోగము లశాశ్వతమంచును
మదినిదలచి హరనాథు ననిశమున్
భజనమొనర్చుచు భక్తినిమనుమా ॥మా॥

మంగళహారతి.

ప॥ హారతిగైకొనుమిదిగో నీరజనాభా! జయ ॥హా॥
అ॥ అరిజనభీకర! పరమకృపాకర! వరమంగళకర!
నిరుపమకారా! ॥హా॥
సాకి॥ అఖిలలోకాతీతా! హరి! ముకుందా! ప్రమేయా!
నిఖిలలోకైకవంద్యా! నిర్గుణా! నిర్మలాత్మా!
చ॥ మాయామానుష సుందరరూపా!
మరకతమణిమయహార విభూషా!
జగదభిరామ! జననుతనామ! జానకిరామ! ॥హా॥

అనర్ఘనారదము లేక నారదవివాహము.

ఇందలిపాత్రలు.

పురుషులు.

శ్రీమహావిష్ణువు	...	
సనకసనందనులు	...	మునులు
నారదుడు.	...	దేవరుషి
తుంబురుడు	...	గాయకుడు
పర్వతుడు	...	నారదుని మేనల్లుడు
తాళధ్వజుడు	...	సౌభాగ్యసుందరి భర్త
వృద్ధబ్రాహ్మణుడు	...	శ్రీమహావిష్ణువు
రాజు	...	మదయంతి తండ్రి

స్త్రీలు.

శ్రీమహాలక్ష్మి	...	శ్రీమహావిష్ణువు భార్య
సౌభాగ్యసుందరి	...	స్త్రీయైన నారదుడు
మదయంతి	...	రాజకుమార్తె
చెలికత్తె	...	మదయంతి చెలికత్తె

అనర్ఘనారదమునందలి పాటల లీస్టు.

నెం.	క్యారెక్టర్సు.	పాటలు.	రాగము.	తాళము.	వర్జనల్ పాటలు.	రికార్డుయిచ్చినవారు.
1	ప్రార్థన	శ్రీకరసుర	యమన్	ధృపత్	స్వరపరిచినది	
2	సూత్రధారి	శ్రీరమా	మాల్ కౌస్	త్రితాల్	స్వరపరిచినది	
3	మునులు	రక్షాప్రభువు	భైరవి	దాద్రా	రక్షాప్రభూతూనె	ప్రొ॥ నా॥ వ్యాస్
4	నారదుడు	సర్వేశ్వరా	అసావేరి	త్రితాల్	స్వరపరిచినది	
5	నారదుడు	పరమపావను	మాల్ కౌస్	జప్ తాల్	దివ్యస్వాతంత్ర	మా॥ దీనానాథ్
6	విష్ణువు	కనుగొనగ	అఠాణా	జప్ తాల్	ధిఃకారమనసా	పెండార్ కార్
7	విష్ణువు	మదిదెలియు	దుర్గా	త్రితాల్	అవినాశిహా	ప్రొ॥ నా॥ వ్యాస్
8	,,	కంటివె	శంకర	,,	సన్నిధజీసేవా	బాలగంధర్వ
9	,,	నాచైదము	భీంఫలాస్	,,	భూషణసుసారా	,,
10	సౌభాగ్యసుందరి	నాబ్రతుకు	భాగేసరీ	జప్ తాల్	కామకరజాగెమన	,,
11	,,	హేకృపాల	కాఫి	త్రితాల్	భక్తిభావనా	,,
12	,,	శ్రీసతిరమ	కమాచ్ మాండ్	దాద్రా	జానకినాథా	ప్రొ॥ నా॥ వ్యాస్

13	రాజు	తరుణిరూపు	మాల్ గుంజి	త్రితాల్	మురళికేధూని	ప్రొ॥ నా॥ వ్యాస్
14	సౌ॥సుందరి	రాదామాపైని	భైరో	దాద్రా	జాగోబ్రిజ	ప్రొ॥ నా॥ వ్యాస్
15	నారదుడు	జగతిలో	ముల్ తాని	త్రితాల్	స్వరపరిచినది	
16	నారదుడు	విష్ణునిలీలలు	లలత్	,,	మైఘుంగరువా	ప్రొ॥ నా॥ వ్యాస్
17	విష్ణువు	మాయామహి	మియాకీమల్లార్	,,	సాధోమనకా	,,
18	నారదుడు	శ్యామసుందర	సాహని	,,	స్వరపరిచినది	
19	నారదుడు	ప్రేమసుధారస	భాగేసరి	,,	ప్రియకరవశమ	బాలగంధర్వ
20	మదయంతి	గానమునకు	కన్నడ	,,	స్వరపరిచినది	
21	నారదుడు	ప్రేమప్రభావ	హమీర్	,,	ధాటసమరిజా	బాలగంధర్వ
22	పర్వతుడు	విరహానలంబు	బహార్	,,	ఫూలవాలెకంత	ప్రొ॥ నా॥ వ్యాస్
23	మదయంతి	భామాప్రణయ	యమన్	,,	కాయానమవిలీ	మా॥ శాంతారామ్
24	మదయంతి	యిటులాడగన్	తిలక్ కమోద్	,,	దేవజగదోద్ధారా	

25	మదయంతి	సదయాత్మ	పహాడి	,,	స్వరపరిచినది	
26	నారదుడు	భామాయిటు	కమాచ్	,,	కామిాసత్యా	యస్. జి. కిట్టప్ప
27	నారదుడు	దేవదేవ	బ్యాగ్	,,	సత్యసత్యనఘ	బాలగంధర్వ
28	రాజు	మహిమగనగ	భూప్	,,	స్వరపరిచినది	
29	నారదుడు	చానయిట్టె	బిభాస్	దాద్రా	ఛాండొక్రిష్ణ	ప్రొ॥ నా॥ వ్యాస్
30	పర్వతుడు	దైవమాయర్క	గౌడిసారంగ్	త్రితాల్	స్వరపరిచినది	

మ ం గ ళ ము.

ప్రార్థన.

యమన్—ధృపద్.

ప॥ శ్రీకర! సురముని గణనుత!
శ్రీలోలా! గోపబాలా! మురహర! ॥శ్రీ॥
అ॥ నిరుపమాన! నీరజపాద!
నిరతము మముకాపాడుమా కృపను ॥శ్రీ॥
చ॥ భువనభరణ పరిపాలన!
భవభయహర! దయగనుమా!
శ్రీకృష్ణవిలాస సభను
ముదమలర సదమల మతిని ॥శ్రీ॥

సూత్రధారుడు.

మాల్ కౌస్—త్రితాల్.

ప॥ శ్రీరమా హృదయలోల! ॥శ్రీ॥
అ॥ శేషతల్ప శయనా! ॥శ్రీ॥
చ॥ ప్రేమవాహిని తరంగములబడి
రామనామసుధ పానముజేయని
కామక్రోధజని తాత్ములకునిల
స్వామిపద సేవ యెటులభియించును ॥శ్రీ॥

సనకసనందనులు.

భైరవి—దాద్రా.

ప॥ రక్షా ప్రభువు నీవేకద బ్రహ్మాండనాథా! ॥ర॥

అ॥ జీవసధారా! దేవా! రావా! బ్రోవా! ॥ర॥

చ॥ నీవె తల్లిదండ్రి గురువు దైవమీవె జగతిన్

నిఖిలలోక పావనా! నిగమాంతవేద్యా! ॥ర॥

సాకి॥ నిఖిలగుణపరీతా! నిరతశాంత స్వరూపా!

సగుణనిర్గుణాతీతా! సత్యధర్మప్రదీపా! ॥ర॥

నారదుడు.

అసావేరి—త్రితాల్.

ప॥ సర్వేశ్వరా! ననుబ్రోవగ రావా! ॥సర్వే॥

అ॥ నిర్వికారగుణా! నిర్గుణాత్మకా! ॥సర్వే॥

చ॥ కరివరదుడవని బిరుదువహించిన

పరమపురుషనీ మరుగుజొచ్చితిని

అరమరలేటికి సరగున బ్రోవగ

వరకృపారసము బరపుమునాపై ॥సర్వే॥

నారదుడు.


మాల్‌కౌస్—జప్‌తాల్.

ప॥ పరపావను కీర్తనముదక్క వేరెఱుంగ ॥పరమ॥

అ॥ చలనలేశము లేక నెగడునా మదిభక్తి ॥పరమ॥

చ॥ లోకమాతగు లక్ష్మి పాతకుడనని దలచి

సాటివారిలో నన్ను యీసడించటుచనగ ॥పరమ॥



వైకుంఠము.



విష్ణు:- (బ్రాహ్మణవేషమున) రాజా! నీభార్య [illegible]

శ్రీమహావిష్ణువు.

అఠాణా—జప్ తాల్.

ప॥ కనుగొనగ మనసాయెనా? నారదా! ॥కను॥
అ॥ సంసారసాగరము తరియింపతరమా?
సాధుజనసంత్రాణుడైన శ్రీహరిమహిమ ॥కను॥
చ॥ అవతారధారినై పరితాపపడనే
కర్మఫలమును దాటఘనునకును వశమా ॥కను॥

శ్రీమహావిష్ణువు.

దుర్గా—త్రితాల్.

ప॥ మది తెలియుమా మాయా జగతిన్
జీవతతుల గతులన్ యిటులగనులన్ ॥మది॥
అ॥ నిజశక్తిమాయన్ తరియింపగానా
ధాతహరులకైనన్ వశమా కనుగొనగానీవా ॥మది॥

శ్రీమహావిష్ణువు.

శంకర—త్రితాల్.

ప॥ కంటివెయీకొలని సౌభాగ్యము ॥కంటి॥
అ॥ కనులకింపై కనుపట్టెనుగా ॥కంటి॥
చ॥ నిర్మలమగుకాసార జలంబులు
తపసులకిరవై తనరెడులీలన్ ॥కంటి॥

శ్రీమహావిష్ణువు.

భీన్‌ఫలాస్—త్రితాల్.

ప॥ నాచైదము లీలా తెలియ ॥నా॥

అ॥ వశమా కనుగొన యేరికైన ॥నా॥

చ॥ దేవరుషిగదా యీనారదముని

మాయనుదెలుపగ మమతజనించెను ॥నా॥

సౌభాగ్యసుందరి.

భాగేసరీ—జప్‌తాల్.

ప॥ నాబ్రతుకిదేల వృథగాగ జనియించితో ॥నా॥

అ॥ ఆదరింపగనాకు ఆధారమును లేని ॥నా॥

చ॥ రూపలావణ్య మలరారుచుండెడినాకు

నాథుఁడెవఁడిట తెలియరాదె విలపింపగా ॥నా॥

2 లోకనాథా! నన్నిదేల సృజించితో

దయజూపు నాపైని తెలియజాలనుమాయ ॥నా॥

సౌభాగ్యసుందరి.

కాఫి—త్రితాల్.

ప॥ హేకృపాలవాలా! దేవా! ॥హే॥

అ॥ అగణితాత్మా! ఖగవాహనప్రభో! ॥హే॥

చ॥ బాధలకోరకై బ్రతికింపగ నా

పాపమేమి నీ ప్రాపుఁజేరితిఁ ॥హే॥

సౌభాగ్యసుందరి.

కమాచ్‌మాండ్—దాద్రా.

ప॥ శ్రీసతిరమణా! తరించితి నీకృపఁ ॥శ్రీ॥

అ॥ ప్రభునీదుప్రేమా తెలియంగనౌనే

మదిమోదమొంద పతిగూర్చుచునుండ

తరించితి నీకృపఁ ॥శ్రీ॥

తాళధ్వజుడు.

మాల్‌గుంజి—త్రితాల్.

ప॥ తరుణిరూపుఁగన తమిఁ దవిలెమది ॥తరు॥

అ॥ కాయజురాణి యీ కాంతయనగదగు ॥తరు॥

చ॥ మున్నా శ్రీహరి మోహినియైకను

వన్నెలజూపిన చిహ్నములివియ

హాయలుగులుకు సోయగమును గనుగొన

తనివిదీరమది రమింపడలపో ॥తరు॥

సౌభాగ్యసుందరి.

భైరో—దాద్రా.

ప॥ రాదామాపైనికరుణ రాక్షసాంతకా! ॥రాదా॥

అ॥ పుత్రపౌత్రమిత్ర జనుల

నీక్షితివిడనాడితిమి

శత్రుసమానులవలె మము

వీక్షించుట న్యాయమా? ॥రాదా॥

నారదుడు.

ముల్ తాని—త్రితాల్

ప॥ జగతిలో నే నెటు చరియింపగలను ॥జగ॥

అ॥ జనుల మొగము నెటు చూడగల్గుదును ॥జగ॥

చ॥ సుగతితాత్ములగు సనకాదులకును
జగన్మాతయగు జలజాతాక్షికి
పగతురవలెనే భయపడవలసెఁ
విగతాత్ముడనై యిటు చరియించితి ॥జగ॥

నారదుడు.

లలత్—త్రితాల్.

ప॥ విష్ణునిలీలల నే గనుగొనకఁ ॥విష్ణు॥

అ॥ నికృష్టుడనై మాయను గోరితి ॥విష్ణు॥

చ॥ అనవరతము శ్రీహరినామము నే
తనివిదీర సేయుదునంచని యెడు
మనమున నతిశయమంకురింప నా
ఘనతనశించెను గర్వమడంగెను ॥విష్ణు॥

శ్రీమహావిష్ణువు.

మియాఁకిమల్లార్—త్రితాల్.

ప॥ మాయామహిమం బెరుగలేరు ॥మాయా॥

అ॥ కామక్రోధసంగత దుర్జనాళి
సుఖములనొందుట చేతన్ మదీయ ॥మాయా॥

చ॥ సుఖదుఃఖంబులు సమముగగాదా
స్వాభిమానమున సంవృతమతులై
హర్షశోకాదు లతీతములుగాఁ
చాల వెతలొందుచుండియు మదీయ ॥మాయా॥

నారదుడు.

సొహని—త్రితాల్.

ప॥ శ్యామసుందర శరీరా! ॥శ్యా॥

అ॥ సామగానలోల! వినుతశీలా!
సుజనపరిపాల! నవ్యవనమాల! ॥శ్యా॥

చ॥ కపటనటన సూత్రధారివై యిల
నాట్యమాడింప నాందిభూతుడవు
కలుషహర! కమలపద! కరివరద! ॥శ్యా॥

నారదుడు.

భాగేసరీ—త్రితాల్.

ప॥ ప్రేమసుధారసమౌ హరిస్మరణ ॥ప్రే॥

అ॥ జననమరణ ఖేదముల మాన్పుగా ॥ప్రే॥

చ॥ నీపదపద్మము నేమది దలతుఁ
దయనుగనవ? దనుజాంతధీరా! ॥ప్రే॥

మదయంతి.

కన్నడ—త్రితాల్.

ప॥ గానమునకు సరిగాన మీజగతిన్ ॥గా॥

అ॥ మానసమున అనురాగము గొల్పెడు ॥గా॥

చ॥ వీనులకింపుగ విందునొనర్చియు

ఆనందాబ్ధినిదేల్ప మహిమగల ॥గా॥

నారదుఁడు.

సామీర్ — త్రితాల్.

ప॥ ప్రేమపరిభావ మెరుంగనౌనే ॥ప్రే॥

అ॥ కోమలిమానస కువలయమునుగల ॥ప్రే॥

చ॥ మానులకును మహామహులకునైనన్

మదయంతినిగన మమతజనించున్

మానిని మానస మునన్ గోరెన్

అహహా నాభాగ్యమునేమందున్ ॥ప్రే॥

పర్వతుఁడు.

బహార్ — త్రితాల్.

ప॥ విరహానలంబునను యీవిధిని

జరింపన్ భావ్యమే తనకున్ ॥విర॥

అ॥ తొలుతటి మాటలు తలపునలేకన్


తులువాత్మకునకై తరుణినిన్ గోరన్ ॥విర॥

మదయంతి.

యమన్ — త్రితాల్.

ప॥ భామాపరిణయమున్ దెలియకన్

శపియింపన్ దగునా ॥భామా॥



[illegible]:— మనము చేసికొన్న యోగ్యతలు జాడ మున్నదా?

అ॥ తాపసవర్యా! తామసమేలా!

తరుణిమనవిగొని దయగొనుమా ॥భామా॥

మదయంతి.

తిలక్ కమోద్—త్రితాల్.

ప॥ ఇటులాడగన్ తగునా?

మనంబున భేదభావమునన్ ఆహా! జనకా! ॥ఇటు॥

అ॥ నారదదాస్యము నామదిగోరెన్

వాదములేటికి వలదిక చాలుఁ

ఖేదముగ్గలెడి మాటలికేలఁ

నాదాత్మక వేదాంతునిగని ॥ఇటు॥

మదయంతి.

పహాడి—త్రితాల్.

ప॥ సదయాత్మ దయనుగనుమా

మదివేరు దలుపనగునా ॥సద॥

అ॥ సతిభావ మెరుగలేకఁ

పతినేల కోరితనఁగఁ ॥సద॥

సాకి॥ నాదోపాసకుని నామదిఁగోరితిన్

వివాదంబదేల? కరుణింపుమా (సతిభావ) ॥సద॥

నారదుడు.

కమాస్—ఆదితాళము.

ప॥ భామా!! యిటుగోరఁ

పరితాపభారమా అయొ

అ॥ పరితాపభారమా భారమా భారమా అయ్యొ ॥ భామా॥

చ॥ మునిబారిని బడి మానివరునిగోర

మానిశాపమున నే మారితిఁ (మాని)

యీతరిఁ గోరగన్ భావ్యమా సుగుణ ॥భామా॥

నారదుడు.

భ్యాగ్—త్రితాల్.

ప॥ దేవదేవ! అమరాదివందిత! ॥దేవ॥

అ॥ భావాతీతుడ వీవె కావా? ॥దేవ॥

చ॥ నీమహిమలుగన యేరికి తరమా

కృపగనుమా కరుణాలవాలా! ॥దేవ॥

రాజు.

భూప్—త్రితాల్.

ప॥ మహిమగనగ తరమవునా? మాయ ॥మహి॥

అ॥ సారరహితమగు సంసారపుమాయ ॥మహి॥

చ॥ సతతబ్రహ్మచారియైన మానిని

అతులితముగ మదయంతిగోరుటచె

సన్యాసియె సంసారిగ మారెన్

సంగీతము మొతటిఘనిఁజేసెన్ ॥మహి॥

నారదుడు.

బిభాస్—దాద్రా.

ప॥ చాన! యిట్టి నన్నుగోర

సౌఖ్యమెట్లు జెందెదవు? ॥చాన॥

అ॥ శాపవశముచేత నేను వానరరూపము జెందితి

ముఖమే యీకీతి మార యేటికి నాపైమోహము ॥చాన॥

పర్వతుడు.

గౌడిసారంగ్—త్రితాల్.

ప॥ దైవమాయన్ కనుగొన తరంబౌనా? ॥దైవ॥

అ॥ బ్రహ్మేంద్రాది రుద్రాదులకైనన్ ॥దైవ॥

చ॥ జామాతని చాతుర్వ్రతమునకై

నియమముతో నను నటగొని చనగన్

కామాంధుడు కాంతకు వశుడౌటన్

తామసాగ్నికిం ధనముల మైతిమి ॥దైవ॥

శ్రీ కృష్ణతులాభారము
సావిత్రి
రాధాకృష్ణ
రామదాసు
నాటకములనందలి పాటలు.
భక్తికీర్తనలు-పదములు-జావళ్ళు.

శ్రీకృష్ణతులాభారము, సావిత్రి, రాధాకృష్ణ, రామదాసు నాటకముల నందలి పాటల లీస్టు.

భక్తి కీర్తనలు, పదములు, జావళ్ళు.

నెం.	క్యారెక్టరు.	పాటలు.	రాగము.	తాళము.	వర్ణనల్ పాటలు,	రికార్డుయిచ్చినవారు.
1	నారదుడు	రాధాకృష్ణా	దుర్గా	త్రితాల్	స్వరపరిచినది	
2	నారదుడు	యదునందన	భాగేసరీ	,,	తరలాజను	బాలగంధర్వ
3	,,	శ్రీగోపాలా	భీంపలాస్	,,	కోరిభజింతును	క॥ రామనాథశాస్త్రి
4	,,	శ్రీరమారమణ	భాగేసరీ	,,	స్వరపరిచినది	
5	,,	ఆనందా	యమన్	,,	స్వరపరిచినది	
6	,,	పరబ్రహ్మ	దర్బారీకానడ	మి॥అట	స్వరపరిచినది	
7	,,	వైకుంఠేశ	దుర్గా	త్రితాల్	స్వరపరిచినది	
8	,,	దీనజన	సారంగ్	,,	స్వరపరిచినది	
9	,,	రాధారమణా	పహాడి	,,	స్వరపరిచినది	

10	సత్యకృష్ణ	ఎంతోచోద్య	కాఫి	త్రితాల్	స్వరపరిచినది	
11	శ్రీకృష్ణ	కనుగొను	పహాడి	,,	శశిసూర్యప్రభా	బాలగంధర్వ
12	,,	కాంతానన్నీ	భాగేసరీ	జప్‌తాల్	ఆతాంరాగ	బాలగంధర్వ
13	,,	వలదందునా	భూప్	త్రితాల్	సుజనకసా	బాలగంధర్వ
14	,,	సఖీయిటుల	మాండ్	,,	మలామదనభాసె	బాలగంధర్వ
15	సత్య	రమేశారాధికా	అసావేరి	,,	దరేజన్నత్ కేఖు	నూరేయిస్లాలామ్
16	నారదుడు	దేవాదీనావనా	భీంఫలాస్	,,	స్వరపరిచినది	
17	సావిత్రి. చెలి	చూడుముసఖి	కమాచ్	,,	కోయలియకో	
18	సావిత్రి	మాతాఎటుల	కాలింగడమిశ్ర	,,	రాధాఎంతకృశిం	సి. యస్. ఆర్ ఆంజనేయులు
19	రాధ	మనోనాధ	మాల్‌కోస్	,,	స్వరపరిచినది	
20	రామదాసు	శ్రీరామచంద్రి	దుర్గా	,,	స్వరపరిచినది	
21	రామదాసు	రఘుకుల	మాండ్‌జిల్లా	,,	సుమరసకరేమనా	క్రిష్ణరావు తెందూల్‌కర్

22	రామదాసు	శ్రీరామచంద్ర	భీంఫలాస్	,,	స్వరపరిచినది	
23	,,	రామాభిరామ	దర్బారీకానడ	,,	స్వరపరిచినది	
24	కబీరు	రఘురామనామ	భీంఫలాస్	,,	హైక్యాక్యాజల్వా	ఇందుబాల
25	భక్తికీర్తన	సీతాలక్ష్మణ	కేదారగౌళ	ఆదితాళం	స్వరపరిచినది	
26	,,	జగదుద్ధారణ	కన్నడ	,,	స్వరపరిచినది	
27	,,	రాధారమణ	తిలంగ్‌దేశ్	దాద్రా	శ్యామసుందర	పా॥ నా॥ వ్యాస్
28	,,	ప్రేమామహిమా	యమన్	ఖం॥త్రిపుట	స్వరపరిచినది	
29	హరిశ్చంద్రుడు	శ్రీసతిరమణా	భైరవి	త్రితాల్	జగర్కెదుఖడే	రోషనార్
30	,,	దైవలిఖితమ్ము	కమాచ్	,,	కోయలియాకో	
31	రామాయణం	రామాభిరామ	రాగమాలిక	దాద్రా	స్వరపరిచినది	
32	పదము	మారాకారాపీ	కాంభోజి,	మిశ్రగతి	స్వరపరిచినది	
33	జావళి	సుకుమారా	కాఫి	త్రితాల్	కానాముఖసేన	
34	జావళి	సరసకురావేమి	కమాచ్	ఆది	స్వరపరిచినది	
35	మంగళము	హారతిరఘు	భైరవి	త్రితాల్	హారతిఅవధూతా	హిరాభాయ్‌బరోడ్కర్

నారదుడు.

దుర్గా—త్రితాల్.

ప॥ రాధా కృష్ణా! మాధవా! ॥రాధా॥

అ॥ యదువరనుత! సురముని గణసేవిత! ॥రాధా॥

చ॥ దేవాధిదేవ! ప్రభావా!
భావాతీతా! జీవనదాతా!
శివబ్రహ్మాదుల వినుత! సుమహితా!
బ్రోవవేర వైకుంఠనివాసా! ॥రాధా॥

నారదుడు.

భాగేసరీ—త్రితాల్

ప॥ యదునందన! గోకులబాలా! ॥యదు॥

అ॥ గోపీహృదయ ఖేలితలీలా! ॥యదు॥

చ॥ నీదగు మహిమలు యేగును తెలియన్
జాలరుగా లీలామహిమంబున్
గోచరమగు మదిలో గనుగొనగన్.
హేమవసన! నగధారీ! ॥యదు॥

నారదుడు.

భీమ్‌ఫలాసీ—త్రితాల్

ప॥ శ్రీగోపాలా! శ్రితజనలోలా! బ్రోవగరావేలా? ॥శ్రీ॥

అ॥ సామజపాలా! సద్గుణశీలా! జాలమదేలా దేవకీబాలా

దీనుడనై నేగానముసేయన్ గరుణను గనవా?
కాంచనచేలా!

చ॥ నీమహిమలుగన యెరికి తరమా నీకృపలేక ॥నీ॥
భావమందున్ భక్తిలేక దీనావనా!
నిన్నెరుగగనగునా?
మనమానంద మింపొంద నినుదలతున్ ॥శ్రీ॥

నారదుడు.

భాగేసరీ—త్రితాల్.

ప॥ శ్రీరమారమణ! శ్రితజనావనా!
సరసిజనయనా! మృదుచరణా! ॥శ్రీ॥

అ॥ నీనామసుధారస సేవనమే
నిరతముగోరుదు నిర్మలచరితా! ॥శ్రీ॥

చ॥ నిఖిలచరాచరములలో నీవై
నిత్యానందమయుండన బరగిన ॥శ్రీ॥

నారదుడు.

యమన్—త్రితాల్.

ప॥ ఆనందాగోపాలకృష్ణా
దేవకీనందన! పాహిమాం! ॥ఆ॥

అ॥ భక్తపాలా! భవ్యశీలా! ముక్తిలోలా! శ్రీకరా!
కంసభయావహా! వసుదేవ శ్రీదేవకీనందన!
పాహిమాం! ॥ఆ॥

చ॥ రాధామానసచోరవిహారా! నాదవినోద శ్రీధరా!
నందయశోదా సుందరధీరా! వందితజనపరిపాలనా ॥అ॥

నారదుడు.

దర్బారీకానడ—మిశ్రజాతిఅట.

18 అక్షరములు.

ప॥ పరబ్రహ్మ సచ్చిదానంద!
పరమపురుష! పతితపావన!
పరంజ్యోతి స్వరూపుండవీవె ॥పర॥

అ॥ పురాణపురుషుండవు నీవని
పరిపరివిధముల నినువేడగ
పరాకేలదీనుని నను బ్రోవగ ॥పర॥

చ॥ ఆదిమధ్యాంత రహితుండవు
వేదవేదాంతవిదితుండవు
సాధుజనులబ్రోచెడి బిరుదముగల ॥పర॥

2 వేదములను పరిపాలింపగ ఆదిమూర్తివైతివి కాదా
బాధపడెడు కరిమొరవిని మకరిని వేగమె ద్రుంపగలేదా
బీదకుచేలుని బ్రోవగలేదా
సదమల కరుణాంతరంగ ప్రకాశమూర్తివి నీవే కాదా
సాదరమున ద్రౌపది మానసంరక్షణ మొనర్పలేదా
భేదభావ మెటుగల్గె నాపై ॥పర॥

నారదుడు.

దుర్గా—త్రితాల్.

ప॥ వైకుంఠేశ! రమారమణ!
వనజాసనాదిమునిబృందారకనుత! ॥వై॥

అ॥ ప్రకటితాద్యంత రహితుడవై
నిఖిలంబున నీవై నిండివెలింగెడు ॥వై॥

చ॥ సకలజగదావనా!
సాధుజనసంత్రాణశీల! హరి!
అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా!
అనుపమగుణ మాన్యచరిత్రా!
సగుణనిర్గుణా సచ్చిదానంద!
సర్వాంతర్యామివినై యుండెడు
ప్రభావమును గనగ తరమా?
అభాగ్యులకు జగతిన్ నీమహా
స్వభావమును తెలియంగ లేకకడు
యిడుములపాలై యడలుచుండుదు
స్వభావులగు మానవులు దుఃఖ
సంయుతులై కాలునిదరిజేరుదురుగ ॥వై॥

నారదుడు.

సారంగ్—త్రితాల్.

ప॥ దీనజనపోషణా! ॥దీన॥

అ॥ సనకసనందన సన్మునివందిత! సకలజగదవనా! ॥దీన॥

చ॥ సకలచరాచరముల కధిపతివై
సమభావమునన్ దేవుడవైతివి
సాధుజనావన॥ సంత్రాణశీల
సతతముమదినే నినుస్మరియింతున్ ॥దీన॥

నారదుడు.

పహాడి—త్రితాల్.

ప॥ రాధారమణా! మాధవా!
యదుకులభూషణా! మునిజనపోషణ! ॥రా॥

అ॥ బృందారకనుత! బుధజనసన్నుత!
సుందరముఖారవిందా! ముకుందా! ॥రా॥

చ॥ ఆదిమధ్యాంతరహితుండవు
అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా
సాధుజనుల బాధలదీర్పుటకై
యాదవకుల సంభూతుడవైతివి ॥రా॥

శ్రీకృష్ణుడు—సత్యభామ. (డైలాగు)

కాఫి—త్రితాల్.

ప॥ ఎంతోచోద్యమౌచుదోచె యీవనంబుచేరన్ ॥ఎం॥

అ॥ సంతసంబు మీరన్ స్వాంతమున కపారం
బయ్యె నిరంతరవిభవంబుల మరగన్ ॥ఎం॥

చ॥ నారీసురనందన మునుమీరి గన్పడెడు మనో
హారీ ఆరామసుఖముగోరి అరుదేరీ
యిటుజేరితిమి నారీ ॥ఎం॥

శ్రీకృష్ణుడు.

పహాడి—త్రితాల్.

ప॥ కనుగొనుసఖియా! కనులలరగ యీ
గగనసదృశంబగు ప్రేమనిలన్ ॥క॥

అ॥ కాననమృగసంచయముల జీవన
కారణభూతుని కనుగొనవలదే ॥క॥

చ॥ గమనింపగ యీ ఘనమగువిశ్వము
శలభప్రాయమని దలపుము సఖియా! ॥క॥

శ్రీకృష్ణుడు.

భాగేసరీ—జప్ తాల్.

ప॥ కాంతా! నన్నీవిధి కోపగింపంగతగునా? ॥కాంతా॥

అ॥ నీవియోగభరము భరియింపనౌనే ॥కాంతా॥

చ॥ అనవరతమును నీకుదాసుడై దనరుదన్
మనసునెంచక నన్నుమన్నింపగా వలదె ॥కాంతా॥

శ్రీకృష్ణుడు.

భూప్—జప్‌తాల్.

ప॥ వలదందునా నను వేడా
అ॥ వ్రతభావంబున్ మునివరుకోరికన్ ॥వల॥
చ॥ పరగనారదుని పరమహితంబున్
వనితరో సలుపగ దలచుభ్రాంతినే ॥వల॥

శ్రీకృష్ణుడు.

మాండ్—త్రితాల్.

ప॥ సఖియిటుల నన్వీడన్యాయమటే ॥నా॥ ॥స॥
అ॥ దానమొసంగ నేమమటే నన్ ॥దా॥ ॥స॥
సా॥ ఈధనధనేతరములచే నన్ తులదూపదలంపన్
భరమనితలపక భావింపక ॥దుర్భరమని॥ ॥దా॥ నా ॥స॥
2 ఈచతుర్దశభువనంబుల కుక్షిలోన నిడుకొనిన్
తులదూప దలంపన్
భక్తిభావమునన్ తలంపక ॥న॥భ॥దా॥నా ॥స॥

సత్యభామ.

అసావేరి—త్రితాల్.

ప॥ రమేశా! రాధికాలోలా! దయనుగనవేల!
పరిపాలా! ॥ర॥

అ॥ దయామయ! దాక్షిణ్యకృపాజలనిధివియని
తలపలేనైతిన్ మనంబున ॥ర॥
చ॥ పరిణయాంధతనై ప్రేమమహిమం
బెరుగలేనైతిన్
మనోహర! కనులపొరలూడన్ కంటి
నిజభక్తిభావంబున్ పరాత్పర! ॥క॥ ॥ర॥

నారదుడు.

భీమ్‌ఫలాస్—త్రితాల్.

ప॥ దేవా! దీనావనా! ॥దే॥
అ॥ భావసుధారస పావననామా! ॥దే॥
చ॥ భవభయభంజన! భక్తనిరంజన!
పరమపురుష! నన్ బ్రోవగరావా ॥దే॥

సావిత్రి. చెలులు.

కమాచ్—త్రితాల్.

ప॥ చూడుము సఖీ! ముదంబునొందె లత ॥చూ॥
అ॥ కోమలమునను నొప్పన్ కూరిమిని తరులను బ్రాకన్
కుసుమచయంబులు గుమిగూడివీవన్ పరిమళము
వెదజల్లెహా ॥చూ॥
చ॥ ఇటగనుచెలియా! యీ విరజాజిలతలన్

విభునకు పదసేవొనరించు విధిన్
శిరములధరనొంచి నొయ్యారము మీరగ
నుయ్యాలలూగె ॥చూ॥

సావిత్రి.

కాలింగడామిశ్ర—త్రితాల్.

ప॥ మాతా! యెటులగాపాడెదవో?
అ॥ నన్నెటుల వీక్షించెదవో? ॥మా॥
చ॥ సాధ్వీమణులను సంరక్షింపగ
బాధ్యతనీయదే పరమపావనీ!
పతికి మరణ మాసన్నంబయ్యెను
బ్రతికింపగ భారమునీయదెగా
వైధవ్యంబను జలధిని ద్రోయక
పతిభిక్షం బిడుమా ॥మా॥
2 సుమతి సీత అనసూయ మహాపతి
వ్రతలకిడిన శక్తిని నాకిడుమా
పతిప్రాణములన్ గొనిచను యమునిన్
ప్రార్థింపగ దర్శన మిడజేయుమా
సతికిపతియె గద గతియా జగతిన్
సుతనుగదా జననీ ॥గారీ॥

రాధ.

మాల్‌కౌస్—త్రితాల్.

ప॥ మనోనాథ! ద్వారకావాస! నా ॥మ॥
అ॥ కనులకును కనుపడక పరోక్షమున
నుండగాతగున ॥మ॥
చ॥ ఘనంబులౌ నీదుచరణములు యివి
కమలనాభ! కనులకద్దుకొందున
ఘనాశ్రితా మొరలనాలకింపక
కఠినమును మదిబూనగాతగున ॥మ॥

రామదాసు.

దుర్గా—త్రితాల్.

ప॥ శ్రీరామచంద్ర! పరబ్రహ్మ!
సచ్చిదానంద! సద్గుణకీర్తిసాంద్ర! ॥శ్రీ॥
అ॥ అకలంకాత్మక! ఆద్యంతరహిత!
సకలచరాచర సమభావాతీత!
ప్రకటితభక్త జనావనాదీక్ష!
పాహిమాం! పాహిమాం! పాహిమాం! ॥శ్రీ॥

రా మ దా సు.

మాండుజిల్లా—త్రితాల్.

ప॥ రఘుకులభూషణా!
అ॥ నీపదసేవనమే నాగతియని దలంతుగా ॥ర॥
చ॥ రామనామస్మరణా మృతపానమే
తనివిదీరమన సారగ్రోలి
ధన్యుడనై తినిగా ॥ర॥

రామదాసు.

భీంఫలాస్—త్రితాల్.

ప॥ శ్రీరామచంద్ర! గుణసాంద్రా! ॥శ్రీ॥
అ॥ సరసిజనేత్రా! సన్నుతచరితా! ॥రా॥
చ। నిరవధి సుఖదాయకుడ వనుచు మది
నిరతము నినునే స్మరణమొనర్తును
అరమరసేయక సరగున నాదగు
పరితాపముదీర్పగ దయరాదా ॥రా॥

రామదాసు.

దర్బారీకానడ—త్రితాల్.

ప॥ రామాభిరామ! గుణధామా! ॥రా॥
అ॥ సామజసన్నుతచరిత! సుమహితా! ॥రా॥

చ॥ రామనామసుధారస సేవనమే
కామక్రోధ దుర్గుణము లడంచున్
ప్రేమరహితులిల మహిమ నెరుంగక
యమున్ దండనార్హులౌదురుగ ॥రా॥

కబీరు.

భీంఫలాస్—త్రితాల్.

ప॥ రఘురామనామ స్మరణామృతపానమె
కామితఫలదాయకమౌగా ॥ర॥
2 సంసారదుఃఖసాగరము తరింపగ
నావికమై యలరారుగదా ॥ర॥
3 పరమాత్ముని సంకల్పము గనుగొన
పరమేష్టికైనను తరమౌనా ॥ర॥
4 ఆశాపిశాచ మోహాంధులకై
అవనిన్ దరింప మార్గముగనరన్ ॥ర॥
5 మలమూత్రమాంస సంజనితంబౌ
మాయాశరీరమని తలపరుగా ॥ర॥
6 కామక్రోధమద మాత్సర్యములచే
కాలునిబాధల కెరయౌదురుగా ॥ర॥
7 ధనధాన్య పుత్రమిత్రుల గనుగొనగా
తమవేయని మది భ్రమతురుగా ॥ర॥

8 తనువువిడచి జీవాత్ముడరుగగా
తలవాకిట బడవైతురుగా (తనతనువు)
9 అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుని
అనుదినమును స్మరియింపుడికన్ ॥ర॥

భక్తికీర్తన.

కేదారగౌళ—ఆదితాళము.

ప॥ సీతాలక్ష్మణ భరతశత్రుఘ్నులు
కోదండపాణి కొలువైయుండగా ॥సీతా॥
అ॥ వాతాత్మజుడు శ్రీరాము పాదముల
ప్రీతిగగొలుచుచు ఖ్యాతినిగాంచడె ॥సీతా॥
చ॥ ఇతిహాసపురాణాగమవేద్యుం
డైన పరాత్పరు నారాధించుచు
క్రతువులొనర్చిన కర్మిష్ఠులకై
ననుసహితము పడయంగరాని యీ
క్షితితలమున శ్రీత్యాగరాజగురు
జయదేవులు నారాయణతీర్థులు
అతులితముగ భజియించుచు భువిపై
విదితులై పరమపదమొందిరిగద ॥సీతా॥
2 మీరా సక్కులు రామ కబీరులు
పరమభక్తులై భువిపై వెలసిరి
కారుణ్యాలయ నిలయుడైన శ్రీ

కరివరదుడు వైకుంఠపురీశుని
జేరగ దలచిన రామనామస్మర
ణారస సేవనముగ మించినదిల
వేరొకండు మహిలేదని దలపుడు
సరవిని భద్రాద్రిని వెలసిన శ్రీ ॥సీతా॥

భక్తికీర్తన.

కన్నడ—ఆదితాళము.

ప॥ జగదుద్ధారణా! జానకీరమణా!
ఖగపతివాహనా! కవిజనపోషణా! ॥జ॥
అ॥ నిఖిలభువనముల కధినాధుడవై
సకలజీవులను పరి పాలించెడు ॥జ॥
చ॥ అకలంకాత్మక ఆద్యంతరహిత
ప్రకటిత దీనజనా సన్నుతశీలా! ॥జ॥
2 సాధుజనపాల! సన్నుతశీలా!
బీదలపరిపాలింపవ దేలా
యాదవకులభూషణ గోపాలా!
రాధామాధవ బ్రోవుమీవేళా! ॥జ॥

భక్తికీర్తన.

తిలంగ్ దేశ్—దాద్రా.

ప॥ రాధారమణ! మదనమోహన! ॥రా॥

అ॥ బృందావనా! సురమునిగణ
వందితా పదారవింద నందనందన! ॥రా॥
చ॥ గోకులపావన! గోపికరమణ!
గోవర్ధనగిరిధారీ! కోపమేలనాదుపైని
తాపసాంఘ్రివంచునీదు ప్రాపుజేరితి ॥రా॥

భక్తికీర్తన.

యమన్—త్రిపుట.

ఖండజాతి 9 అక్షరములు.

ప॥ ప్రేమా! మహిమంబెరుంగ తరమౌనా
సామాన్యంబగు నిలగల నరులకు నిజ ॥ప్రేమ॥
అ॥ కామాంధతయొక ప్రేమయే యౌనా
సమభావమునన్ స్వామిని గనుగొను నిజ ॥ప్రేమ॥
చ॥ త్రిమూర్తులును సహితము ప్రేమపాశమున బడి
క్రమంబువిడి నడువరె మును జగతిన్
అమరపురీశుడు ప్రేమచె హల్యను గవయుట
చేతనేగదా కడుయిడుముల బడె
ప్రేమపాత్రుడై గురుపత్నిని కలయుట
చేతనెగద చంద్రుడు కళంకుడాయెను
ప్రేమప్రభావము వర్ణింపగ శేషుని
యంతటివానికి శక్యంబే నిజ ॥ప్రేమ॥

హరిశ్చంద్రుడు.

భైరవి—త్రితాల్.

ప॥ శ్రీసతిరమణా! దీనదయాళో!
పాతకహరణా! పాలింపవేనన్ ॥శ్రీ॥
అ॥ భూపతినగునన్ నీ్నగతి జేయన్
పాపమదేమో? పరమాత్మ యెరుగన్ ॥శ్రీ॥
చ॥ పరమపతివ్రతయగు నర్ధాంగిన్
వంశాంకురమై వరలెడు తనయున్
2 సత్యదీక్షకై సాహసించినే
పరులకమ్మితిని పాపాత్ముడనై ॥శ్రీ॥
3 అఖిలభోగ రాజ్యాదులవిడి నే
కడకు కాటికా పరిచవలసెన్
4 మహిని జనించిన మానవతతికిన్
నుదుటివ్రాత మాన్పగ విధితరమా ॥శ్రీ॥

కమాచ్—త్రితాల్.

ప॥ దైవలిఖితమున్ దాటగ తరమా ॥దై॥
అ॥ జగతిలోజీవులకున్ ఆధారము
భగవంతుడెగా జానకినాధుడు
మానవుడై కడుయిడుముల గుడువడె ॥దై॥
చ॥ జననమరణ సుఖదుఃఖంబులకై
జగతిని కష్టసుఖంబులు సమమౌ
అనుభవించియే తీరవలయుగద
హరునంతటివాడైనను సతతము ॥దై॥

రామాయణము.

రాగమాలిక.

కాఫి—దాద్రా.

ప॥ రామాభిరామా! రఘువంశసోమ! ॥రామా॥

రామాభిరామా! రఘురామాభిరామా!

అ॥ కామితార్థఫలదాయక! కలుషహరణ!

కమలనయన! ॥రామా॥

చ॥ సామాన్యులకిల నీమహిమలు గనుగొన తరమానా?

సగుణనిర్గుణాలవాల! సకలలోక పరిపాలా! ॥రామా॥

ఫరజ్. (నాథనామక్రియ.)

యేమిపుణ్యమొనరించెను మున్నుదశరథుండూ

యేమేమినోమునోచెనో కౌసల్య నిన్నుగాంచా

యేమిసుకృతఫలమో నీలీలలుగని తరియించిరి ॥రామా॥

మాల్కౌస్.

తాటకినివధించి పిదప కౌశికయాగంబుగాచి

పాదరజముచే తహల్యాశాపము నెడబాపీ

శివధనువును దృంచియా సీతను పెండ్లాడీ

అవినయుడగు పరశురాము గర్వంబునడంచిన శ్రీ

॥రామా॥

ముల్తాని.

తండ్రియాజ్ఞదీర్ప దండకాటవి కరగీ

భరద్వాజు నాశ్రమంబునుండి చిత్రకూటమునకుజేరి

భరతునినోదార్చి తమపాదుకల నొసంగిన

మీఘనతను యేమని పొగడుదు ॥రామా॥

జోన్ఫూరి.

మాయలేడికొరకై నిజదారను గోల్పోయితుదకు

సాయముజేయగ ప్రాణముబాయు జటాయువును గాంచి

వాయుతనూజుండగు నాంజనేయుని సుగ్రీవుని గని

వాలినివధియించి సుగ్రీవునికిరాజ్యమున్ యొసగిన ॥రామా॥

దేశీ.

వారిజాక్షికొరకై వారధి నియమించీ వనచరుల

సహాయంబున రావణుని వధియించీ లంకాపురికి

విభీషణుని రాజుగనొనరించీ సీతాలక్ష్మణ భరతశత్రుఘ్న

ఆంజనేయులతో నొనరగ పట్టాభిషేక

మహోత్సవముగాంచిన శ్రీ ॥రామా॥

పదము.

కాంభోజి—మిశ్రగతి.

ప॥ మారాకారనీ మోముగనినది మొదలు
మరుబారిలోనైతిరా నాసామి ॥మారా॥
అ॥ చెరగుమాసిన రోజే అరమరలేకను
సరగూన నరుదెంచి బిగికౌగిలొసగితివి ॥మారా॥
చ॥ కలసిమెలసి మన్నము సలిపిన సమరతి
తలపునకును రాగ తల్లడిల్లుచునుంటి
వలపుకాడవని వరియించినందుకు
తెలియగల్గితి నీదు చోరవతనంబును ॥మారా॥
2 సుందరకారన సుగుణాయను బిల్వా
డెందంబునందెంతో ఆనందమొందితి
అందంబునకు మన మిగ్వరమొక్కచాయయే
సందేహమేలనా సందియమును బాపు ॥మారా॥

జావళ్ళు.

కాఫి—ఆదితాళము.

ప॥ సుకుమారాకార! వేగలేరా
గంధంబలందెద రారా! ॥సుకు॥
అ॥ మరుశరబారిఁ బడితినిచాలా
కరుణమనంబున కలుగదదేలా

నామోహనాంగ! రారా
తమిదీర్చ దయనుగనవేరా ॥సుకు॥
చ॥ మధురగానకళాలోలుడవని నీ
అధరసుధారసమును గోరితిరా
సదమలాంగ! నీబిగికౌగిలినిడి
మదనకేళి కలయుట కిదెసమయము ॥మారా॥

భ్యాగ్—ఆదితాళము.

ప॥ పరిహాసమేలరా యేరా నాసామి!
మరుబారి తాళజాలరా ॥పరి॥
అ॥ సరసకు రమ్మనిన విరసమ దేలరా?
సరగున నీబిగి కౌగిలి యొసగరా ॥పరి॥
చ॥ విరులపాన్పునం దరమరలేకను
సురతసుఖ మొసగి రతుల దేల్చరా
సరసవచో విలసిత సుకుమారా!
సురుచిర నవమన్మథ రతిధీరా! ॥పరి॥
2. మదనుని ధాటి కే నెటుతాళుదురా
అధరసుధారస పానమొసంగరా
అదరెడు నాచను లందర కరముల
యెదనెద గదిసి నామదిని రమించరా ॥పరి॥

కాఫి—ఆదితాళము.

ప॥ సమయము కాదుర సరసములాడ యిది ॥సమ॥
సుమశర కుసుమ సుకుమార! సుధీరా! ॥సమ॥
అ॥ కోమలాంగి యింటికి నరుదెంచెద
కామబాధ దీరగ రతిదేల్చెద ॥సమ॥
చ॥ ఇంటిలోన నా విభుడుండెనురా
కంటబడిన బహు తంట వచ్చురా
వెంటనంటి నన్ విడువడొక క్షణము
తుంటరితనమున కిట నోర్వడురా ॥సమ॥
2. వేళకు విచ్చేయర దానింటికి
మేళము కొరకని యటకరుదెంతును
ప్రీతైనంతలో దేలి సమరతుల
సోలగ నాదు పాలిండ్లను బట్టరా ॥సమ॥

కళ్యాణి—రూపకము.

ప॥ ఏమిసేతునే ఓ చెలియా నే ॥నే॥
సామికి దయ రాదాయెనే ॥నే॥
అ॥ కాముబారి కోర్వలేక
యేమానినికొరకు జనెనో నే ॥నే॥
చ॥ సమవయస్సుకాదని మది
భ్రమవహించినందుల కిటు

కుమిలిపోవ వలసివచ్చెనె
విమల సుందరాంగునికై నే ॥నే॥
2. సుమశరు బారికి నోర్వక
భ్రమపడి యిట కరుదెంచెనె
సమయము కాదని నుడివిన
క్షమియింపనటంచు చనెనె నే ॥నే॥

ఆనందభైరవి—రూపకము

ప॥ కినుకబూననేలనె చెలి!
కనికర మింతైన లేక ॥కిను॥
అ॥ కనులనిన్ను గాంచినాడు
తనువుధన్య మయ్యెనెచెలి ॥కిను॥
చ॥ వలపెరుగని నాదుమనసు
నిలబడిపోయెనె నినుగని
పలుమాట లికేటికి నీదు
చెలువునిగ నన్నేలుకొనవె ॥కిను॥
2. కులుకు సోయగమును గాంచగ
కలనైనను మరువజాలక
వలచిన నను రతినిదేల్చి
కులుకుగుబ్బలం దనియవె. ॥కిను॥

సురట—రూపకము

ప॥ ఎంతజాణ వైతివె చెలి
కాంతుని కౌగిటను జిక్కినీ ॥వెం॥
అ॥ సుంతైనను భయములేక
పంతగించి రతిని దేల్పనీ ॥వెం॥
చ॥ అంతుదొరక దాయెనీమన
సెంతెంతో తరచిచూడ
యింతదాన వనుచునే నిను
మంతైనను దలపనైతి నీ ॥వెం॥
2. అధరసుధారస మొసంగి
మదిని భ్రమింపగ జేసియు
అదనుననీ కుచములాన్చి
సదయత నను దేర్చుటకునీ ॥వెం॥

భైరవి—రూపకము

ప॥ భ్రాంతిపడితి వేలనె చెలి
కాంతుని కనుగొని నంతనె ॥భ్రాం॥
అ॥ సుంతయు మర్యాదలేక
వింతగ వీధుల దిరుగను ॥భ్రాం॥
చ॥ స్వాంతము విమపూరితమై
యెంతయు సరసోక్తి వలుకు

అంతరంగమును తరచక
వంతల పొలగుదు వె చెలి ॥భ్రాం॥
2. కాంతలపొందుకు చవియత
డెంతో వినయములజూపి
పంతగించి తుదకునాత
డెంతో హంతకుడౌనట ॥భ్రాం॥

కమాసు—ఆదితాళము.

ప॥ సరసకు రావేమిరా నాసామి!
నిరతమునిన్నే నెరనమ్మితిరా ॥సర॥
అ॥ మరుశరబారి నన్నెరజేయక నీ
దరిజేరిచి యధరామృత మొసగర ॥సర॥
చ॥ విరులపాన్పుపై సరసములాడుచు
వెరపులేక సలిపిన సమరతులన్
మరపురాగ నే జేసిన నేరము
నెరుగలే కిటుల పరితపింపగ ॥సర॥
2. వరయమ్మనబోల్ పురనివాసుడగు
నరసింహునికైనన్ దయరాదుగ
నిరసనభావం బేలనాపై
పరిహాసింపకుర పదుగురిలో

మంగళహారతి

భైరవి—త్రితాల్.

హారతి రఘురామా! జయ
హారతి సద్గుణధామా! జయజయ ॥హారతి॥

సరసిజలోచన! సన్నుతచరణా!
స్మరసదృశ నవమోహనాంగా!
సరగున దయగనుమా జయజయ ॥హారతి॥

జ్ఞానానందా మోక్షదాయకా!
మానవపరిపాలా! నిఖిలజగ
న్మానిత గుణశీలా! జయజయ ॥హారతి॥

2. సీతా! లక్ష్మణ! భరత! శత్రుఘ్నా!
వాతాత్మజ నిజదాసవందిత సా
కేతపుర నివాసా! జయజయ ॥హా॥

3. భద్రగిరీశా! భవ్యవిలాసా!
భయభవహర! పెంచల నరసింహుని
దయగని బ్రోవగదే! జయజయ ॥హార॥

సంపూర్ణము.

END OF
TITLE